بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

సంపుటి: 8 సంచిక : 33

వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadrqadian.in

17 ఆగష్టు 2023 క్రీ, శ. 29 మొహర్రం 1445 హి,ఖ.

17 జహూర్ 1402 హి, శ.

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَرَحۡمَتِیۡ وَسِعَتۡ کُلَّ شَیۡءٍ ؕ
فَسَاَکۡتُبُہَا لِلَّذِیۡنَ یَتَّقُوۡنَ
وَیُؤۡتُوۡنَ الزَّکٰوۃَ وَالَّذِیۡنَ
ہُمۡ بِاٰیٰتِنَا یُؤۡمِنُوۡنَ (اعراف:157)

అనువాదం: నా అనుగ్రహము ప్రతి దానిని ఆవహించియున్నది. కనుక నేను దానిని (అనుగ్రహమును) ధర్మమును అనుసరించు వారి కొరకు, దానములు (జకాత్) చేయువారికి, మా సూక్తులను విశ్వసించు వారి కొరకు అనివార్య మొనరింతును. (ఆరాఫ్ : 157).

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

**ఇన్ని రసూలుల్లాహి ఇలైకుం, ఫకీదూని జమీఅన్, సయూహ్జముల్ జమ్ఉ వ యువల్లూన ద్దుబుర** అనే పదాలు అల్లాహ్ తాలా యొక్క ఏకత్వమును స్థాపించునట్టి ఆ ఒక్క మహనీయుడి నోటి నుండే వెలువడ్డాయి.

**హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:**

మన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతటి నిర్దిష్టమైన పనిని చేశారో చూడండి! వారు (స) నేను ఒక పనిని పూర్తి చేయడానికి వచ్చాను అని వారు (స) అవతరించిన నాటి నుండి తెల్పుతూనే వచ్చారు. పైగా ఎప్పటి వరకైతే అల్ యౌమ అక్మల్తూ లకుం దీనకుం (అల్ మాయిదా: 4) వినిపించలేదో అప్పటి వరకు హుజూర్ (స) ఈ ప్రపంచాన్ని విడిచి వెళ్ళలేదు. వారు (స) ఇన్ని రసూలుల్లాహి ఇలైకుం జమీఅన్ (ఆరాఫ్: 159) అని ప్రకటన చేశారు. కావున ఈ ప్రకటన రీత్యా ప్రపంచ వ్యాప్తముగా వ్యతిరేకులందరు ఏకమై హుజూర్ (స) కు వ్యతిరేకముగా కుట్రలు, కుతంత్రాలు చేయవలసి ఉండెను. అయినా కూడ హుజూర్ (స) ఎంతో ఓర్పుతో, సహనంతో ధైర్యంతో వ్యతిరేకులను ఉద్దేశించి ఫకీదూని జమీఅన్ (హూద్: 56) అనగా ఏ చిన్న పన్నాగంను కూడ మీరు విడిచి పెట్టకండి. అన్ని రకాల వ్యూహాలను, ఎత్తుగడలను, హత్యా యత్నములను, బహిష్కరణలను, బంధించు ఆలోచనలను చేస్తూ ఉండండి . కాని గుర్తుంచుకోవలసిన విషయమేమనగా సయూహజముల్ జమ్ఉ వ యువల్లూన ద్దుబుర్ (అల్ ఖమర్:46) అనగా అంతిమ విజయం నన్నే వరిస్తుంది. మీ వ్యూహాలన్ని మట్టి కొట్టుకపోతాయి. మీ సమూహాలన్ని చెల్లాచెదురై పోతాయి. దిక్కుతోచని స్థితికి చేరుకుంటారు. వెన్ను చూపి పారిపోతారు అని తెలిపారు. ఇన్ని రసూలుల్లాహి ఇలైకుం జమీఅన్ అనే అత్యంత వైభవోపేతమైన వాగ్దానంను మరేవరు కూడ చేయలేదు. అదే విధముగా ఫకీదూని జమీఅన్ అని ప్రకటించే సహసం మరెవరు కూడ చూపలేదు. అంతేగాకా సయూహ్జముల్ జమ్ఉ వ యువల్లూన ద్దుబుర అనే పదాలు కూడ అల్లాహ్ తాలా యొక్క ఏకత్వమును స్థాపించునట్టి ఆ ఒక్క మహనీయుడి నోటి నుండే వెలువడ్డాయి.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 469, ప్రచురణ 2018, ఖాదియాన్)

## అల్లాహ్ తాలా ఒక ప్రత్యేక జాతికి కాకుండా మానవులందరికి గౌరవాన్ని ప్రసాదించినట్లుగా ఈ సూక్తిలో తెలిపాడు.

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు బనీ ఇస్రాయీల్ అధ్యాయపు 71వ సూక్తి “ **వలఖద్ కర్రమ్న బనీ ఆదమ వ హమల్నాహుం ఫిల్ బర్రి వల్ బహ్రి వ రజఖ్నాహుం మ్మిన త్తైయ్యిబాతి వ ఫజ్జల్నా హుం అలా కసీరిన్ మిమ్మన్ ఖలఖ్నా తఫ్జీలా** ”ను విశ్లేషిస్తూ ఇలా పేర్కొన్నారు.

అల్లాహ్ తాలా ఒక ప్రత్యేక జాతికి కాకుండా మానవులందరికి గౌరవాన్ని ప్రసాదించినట్లుగా ఈ సూక్తిలో తెలిపాడు. కావున ఏ జాతి కూడ ఇతర జాతిపై గర్వాన్ని ప్రదర్శించకూడదు. ఈ సూక్తి ద్వారా యూదులకు మరియు ఖురైష్లకు హితబోధ చేయడమైనది. వారు తమ జాతికి ఇతర జాతులపై ప్రాధాన్యతను ఇస్తుంటారు. అదే విధముగా అల్లాహ్ తాలా అన్ని జాతులకు కూడ ప్రాధాన్యతను కల్పించినట్లుగా తెల్పుచున్నాడు. కాని కొన్ని జాతులు ఆయా ప్రాధాన్యతలకు అనుగుణముగా ప్రయోజనాన్ని పొందలేక పోయాయి. పైగా అల్లాహ్ తాలా వారి కోసం సుమగం చేసిన మార్గాలను వారు అనుసరించడం మానుకున్నారు. వ హమల్నాహుం ఫిల్ బర్రి వల్ బహ్రి అని పలికి సముద్రం మరియు భూభాగాలను మానవ జాతి మనుగడ కోసం సమానమైన సముచితమైన స్థానాలుగా కల్పించాడని సూచన ప్రాయంగా తెల్పుచున్నాడు. కావున ఏ జాతివారైన ప్రాధాన్యతను సంతరింప జేసుకో దలచినచో వారు కూడ సమ పాళ్లలో ఈ రెండింటి నుండి ప్రయోజనాన్ని పొందవలెను.

ఖుర్ఆన్ కరీంను ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం రూపొందించారని ప్రజలు మాట్లాడుకుంటారు. ఇక్కడ పేర్కొనబడిన విషయాలు ఒక అరబ్ వ్యక్తి నోటి నుండి వెలువడగలవా?. ప్రత్యేకించి పడవలో ఎన్నడు ప్రయాణించని వ్యక్తి నోటి నుండి వెలువడగలవా?. విచారకరం ఏమిటంటే కొన్ని శతబ్దాల నుండి ముసల్మానులు ఈ హితబోధనలను మర్చిపోయారు. ఫలితముగా వారి బలం తగ్గిపోయింది. ఒకవేళ వారు సముద్రపు ప్రయాణాలను గూర్చి ఆలోచించినచో నేడు ఇస్లాం బలహీన స్థితిలో ఉన్నంతగా ఎన్నడు ఉండేది కాదు.

ఫజ్జల్నాహుం అలా కసీరిన్ మ్మిమ్మన్ ఖలఖ్నా తో కొందరు “మానవులు అన్ని ప్రాణులలో కాకుండ కొన్ని ప్రాణుల కంటే గొప్పవారు అనే భావాలను తీసుకుంటారు. ఈ భావాలు సరికావు. ఎందుకనగా ఇక్కడ ఆదమ్ సంతానమును గూర్చి ప్రస్తావించడం జరిగింది. అది కూడ సమాజ పరంగా. కావున అన్ని ప్రాణులపై మానవజాతి మొత్తానికి ప్రత్యేకత లేదనుట లో అనుమానం ఎందుకు. మానవులలో కొంత మంది చాలా దుర్భరముగా ఉంటారు. పశువుల కంటే హీనముగా ఉంటారు. కొందరు పేరుకు మాత్రమే మనుషులుగా ఉంటారు. పశువుల కంటే కొంచం మంచిగా ఉంటారు. మరి కొందరు చాలా మంచిగా ఉంటారు. కొందరు దేవదూతల కంటే మంచిగా ఉంటారు. మరి కొందరు ఉన్నత స్థాయిలో ఉంటారు. మరి కొందరు దేవదూతల స్థాయి కంటే ఉన్నతముగా ఉంటారు. మొత్తానికి మానవులందరు అన్ని ప్రాణుల కంటే గొప్పగా ఉండరు.

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

(2409) హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజియల్లాహ్ అన్హుమా ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. మీలో ప్రతి ఒక్కరు ఒక పాలకుడు. అతడు తన పాలనను గూర్చి ప్రశ్నించ బడుతాడు. రాజు పాలకుడు కావున అతనిని అతని ప్రజలను గూర్చి ప్రశ్నించబడుతాడు. ప్రతి వ్యక్తి తన కుటుంబాన్ని పాలిస్తుంటాడు. కావున అతనిని అతని కుటుంబంను గూర్చి ప్రశ్నించడం జరుగుతుంది. మహిళలు కూడ తన భర్తల ఇంటి యజమానురాల్లు. కావున వారు కూడ ఆయా కుటుంబ సభ్యులను గూర్చి ప్రశ్నించబడుతారు. పనివారు కూడ తమ యజమానుల సిరి సంపదలను కాపాడు బాధ్యల కల్గినవారు. కావున వారిని కూడ ఆయా సిరిసంపదలను గూర్చి ప్రశ్నించడం జరుగుతుంది. (హజ్రత్ ఇబ్నే ఉమర్ రజి) ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా నేను ఫలాన వ్యక్తులను గూర్చి కూడ విన్నాను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. కుమారులు తన తండ్రి సంపదను కాపాడు బాధ్యతను కల్గియుంటారు. కావున తండ్రి సంపదను గూర్చి కుమారులు ప్రశ్నించబడుతారు. కావున మీలో ప్రతి ఒక్కరు బాధ్యత గలవారు. అందువలన మీరు మీ మీ బాధ్యతల విషయంలో ప్రశ్నించ బడుతారు. (సహి బుఖారి, సంపుటి 4 కితాబుల్ ఇస్తఖ్రాజ్ ప్రచురణ 2008, ఖాదియాన్)

ఈ సంచికలో.....

(1) జుమా ప్రసంగం 30 జూన్ 2023 ...... 2లో గలదు.

(2) జుమా ప్రసంగం 07 జులై 2023 ...... 7లో గలదు.

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

సవాద్ బిన్ ఘుజియాహ్‌రజి ఆ యుద్ధంలో ఎంతో ఘన విజయాన్ని సాధించి ఇంటికి తిరిగ వచ్చారు. ఖలీద్ బిన్ హిషామ్ అనే ఒక విగ్రహారాధకుడిని బంధించుకొని తీసుకవచ్చాడు. ఆ తరువాత కాలంలో మహా ప్రవక్త (స) ఖైబర్ యుద్ధం నుండి యుద్ధ సంపదను సేకరించడానికి వారి రజిను నియమించారు.

హ్రజ్రత్ ముస్లేహ్-ఎ- మౌవూద్ రజి మహా ప్రవక్త (స) మృతి చెందుటకు ముందు కూడ ఇలాంటి సంఘటన చోటు చేసుకున్నట్లుగా ప్రస్తావించారు. వారు రజి ప్రస్తావించిన సంఘటన కూడ ఇదే విధముగా ఉన్నది, ఇది బదర్ యుద్ధానికి చెందిన ఘటన కాదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందడానికి సమీప సమయంలో చోటు చేసుకున్న ఘటన అని పేర్కొన్నారు. ఇక్కడ పేర్కొన ఘటనను పోలినట్లు ఉన్నది.

బదర్ యుద్ధంలో, మదీనా యొక్క అన్సార్‌ల నినాదం, లేదా గుర్తుగా"అహద్, అహద్" అని, రాత్రి చీకటిలో లేదా భీకర యుద్ధ సమయంలో, ఈ నినాదం ద్వారా వారిని అన్సార్‌లుగా గుర్తించడానికి ఇది ఎంపిక చేయబడింది. అదేవిధంగా, ముహాజిరిన్ యొక్క నినాదం లేదా గుర్తింపు యా బను అబ్దుర్ రెహ్మాన్. అని గలదు.

ఆం హ్రజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కోసం ఏర్పాటు చేసిన గుడారంలో హుజూర్ (స) దుఆలు చేస్తూ ఉండి పోయారు. హ్రజ్రత్ అబూ బకర్ రజి కూడా హుజూర్ (స)తో ఉన్నారు, ఆ డేరాకు హ్రజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజి నేతృత్వంలో అన్సార్ల బృందం కాపాలాగా నిలిచింది.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో ఉద్వేగభరితంగా ఏడుస్తూ, చేతులు చాచిఅల్లాహ్ తో దుఆలు చేశారు. ఆ తీవ్ర వేదనతో ఇలా దుఆ చేశారు. అల్లాహుమ్మ ఇన్ని అన్‌షదుక వ వఅదక అల్లాహుమ్మా ఇన్ తుహ్‌లిక్ హాజిహిల్ ఇసాబత మిన్ అహ్‌లిల్ ఇస్లామీ లా తుఅబద్ ఫిల్ అర్జి. ఓ అల్లాహ్! నీ వాగ్దానాలను నెరవేర్చుము.. ఓ నా యజమాని! నేడు, ఈ ముస్లింల పక్షం యుద్ధరంగంలో నాశనమైతే, ఈ భూమిపై నిన్ను ఆరాధించే వారు ఎవరూ ఉండరు." ఆ సమయంలో, హుజూర్ (స) చాలా వేదనలో ఉన్నారు, కొన్నిసార్లు హుజూర్ (స) సాష్టాంగంలో పడిపోయేవారు. మరియు కొన్నిసార్లు హుజూర్ (స) లేచి నిలబడి ఆవేధనతో దుఆలు చేసేవారు.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం తమ గుడారంలో ప్రార్థిస్తున్న సమయంలో, హుజూర్ (స) ఒక్కసారిగా నిద్రమత్తులోకి జారిపోయారు, ఆ తరువాత ఒక్కసారిగా మేల్కొన్నారు, ఇలా అన్నారు. "ఓ అబూ బకర్ , సంతోషించండి! నీ ప్రభువు సహాయం వచ్చింది. చూడండి, జిబ్రాయిల్ గుర్రం మీద వచ్చాడు, తన గుర్రం పగ్గాలను గట్టిగా పట్టుకున్నాడు, అతని పాదాలు దుమ్ముతో కప్పబడి ఉన్నాయి.

యుద్ధం ప్రారంభమైనప్పుడు మాత్రం ఆం హ్రజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధభూమిలో ఉన్నారు. ఇలా అన్నారు."ఇప్పుడు సైన్యాలు ఒకదానికొకటి ముందు వరుసలో ఉన్నాయి. అయితే, ఈ సమయంలో, దైవిక శక్తి యొక్క విచిత్రమైన దృశ్యం వ్యక్తమైంది. ఖురైష్‌ల దృష్టిలో ముస్లిం సైన్యం దాని వాస్తవ సంఖ్య రెట్టింపు కంటే ఎక్కువగా కనిపించేలా రెండు సైన్యాలు నిలబడి ఉన్నాయి. దీంతో అవిశ్వాసులు విస్మయం చెందారు.

దీని తరువాత, పూర్తి స్థాయి యుద్ధం జరిగింది. దేవుడు ఇష్టపడితే, మిగిలిన విషయాలను తదుపరి ప్రసంగంలో పేర్కొనబడతాయి.

## సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హ్రజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 30 జూన్ 2023 (30 ఎహ్‌సాన్ 1402)మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ లో ప్రసంగించిన జుమా ప్రసంగం.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَ رَسُولُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

సవాద్ బిన్ ఘుజియా రజి గారికి మహా ప్రవక్త (స) పట్ల ఉన్నటు వంటి అపూర్వమైన ప్రేమను వ్యక్తం చేసిన సంఘటన గత జుమా ప్రసంగంలో ప్రస్తావించబడింది. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు క్రింది విధంగా ఉన్నాయి: "సవాద్ బిన్ ఘుజియాహ్‌రజి ఆ యుద్ధంలో ఎంతో ఘన విజయాన్ని సాధించి ఇంటికి తిరిగ వచ్చారు. ఖలీద్ బిన్ హిషామ్ అనే ఒక విగ్రహారాధకుడిని బంధించుకొని తీసుకవచ్చాడు. ఆ తరువాత కాలంలో మహా ప్రవక్త (స) ఖైబర్ యుద్ధం నుండి యుద్ధ సంపదను సేకరించడానికి వారి రజిను నియమించారు. కొన్ని కథనాల ప్రకారం, పైన పేర్కొన్న సంఘటన సవాద్ బిన్ ఘుజియాకు కాకుండా సవాద్ బిన్ అమర్‌కు ఆపాదించబడింది . ఏది ఏమైనప్పటికీ, చరిత్ర మరియు జీవిత చరిత్రల యొక్క చాలా పుస్తకాలలో ఈ సంఘటన ఎక్కువగా సావద్ బిన్ ఘుజియాహ్ రజికు ఆపాదించబడింది. (ఉసదుల్-ఘబా, సంపుటి 2, పేజి. 590, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బెహ్‌రూత్)

హ్రజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ రజి ఈ సంఘటనను సీరత్ ఖాతమున్న బియ్యీన్‌లో ఈ విధముగా పేర్కొన్నారు:

"అది శుక్రవారం, 17 రంజాన్, 2 హిజ్రి లేదా 14 మార్చి, 624 వ సం॥, క్రైస్తవ క్యాలెండర్ విధానం ప్రకారం. ఉదయం, మేల్కొనగానే మొదట నమాజ్ చేయడం జరిగింది. ఈ నమాజ్‌ను బహిరంగ మైదానంలో ఏకేశ్వరుడైనా అల్లాహ్ ముందు సాష్టాంగపడుతూ చేశారు. ఆ తరువాత, ఆం హ్రజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జిహాద్ గురించి ప్రసంగించారు. కొంచం తెల్లవారిన తరువాత మహా ప్రవక్త (స) వరుస క్రమంలో నిలబడియున్న ముస్లిం శ్రేణులను బాణంతో సరిచేయడం ప్రారంభించారు. సవాద్ అనే సహచరుడు తాను నిలిచిఉన్న వరుస కంటే కొంచెం ముందుకు నిలబడి ఉన్నాడు. ఈ క్రమంలో మహా ప్రవక్త (స) తన బాణాన్ని ఉపయోగించి వారిని వరుసలో వెనక్కి వెళ్లాలని సూచించాడు. అయితే దైవికముగా మహా ప్రవక్త (స) బాణం పిడి వారి ఛాతీకి తగిలింది. అప్పుడు వారు ధైర్యంగా నిరసన తెలిపాడు, 'ఓ అల్లాహ్ ప్రవక్తా (స)! దేవుడు నిన్ను సత్యం మరియు న్యాయంతో పంపాడు, కానీ మీరు అన్యాయంగా మీ బాణంతో నన్ను గాయపరిచారు. కావున దేవుని ప్రమాణం! నేను ప్రతీకారం తీర్చుకోవాలని పట్టుబడుతున్నాను. అని అన్నారు. సవాద్ రజి మాట్లాడిన విధానంను చూసి సహచరులు ఆశ్చర్యపోయారు. అయితే, మహా ప్రవక్త (స) ఎంతో ఆప్యాయతతో, 'సరే సవాద్, నువ్వు నన్ను కూడా బాణంతో గాయపర్చుము అని మహా ప్రవక్త (స) తమ చొక్కాను విప్పారు. తన అపారమైన ప్రేమతో, సవాద్ రజి ముందుకు వచ్చి మహా ప్రవక్త (స) ఛాతీని ముద్దాడారు. మహా ప్రవక్త (స) చిరునవ్వు నవ్వి, 'సవాద్, నీవు ఇలా ఎందుకు చేశావు? ' అని అడిగారు.

అందుకు వారు వణుకుతున్న స్వరంతో, 'ఓ అల్లాహ్ ప్రవక్తా (స)! శత్రువులు మన ముందు ఉన్నారు. నేను తిరిగి రావడానికి బతుకుతానో లేదో చెప్పలేను. కాబట్టి, నేను వీరమరణాన్ని పొందడానికి ముందు శుభప్రదమైన శరీరాన్ని తాకాలనేదియే నా కోరిక. అని అన్నారు. " (సీరత్ ఖాతమున్నబియ్యీన్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సాహెబ్జాదాహ్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ 357-358)

హజ్రత్ ముస్లేహ్-ఎ- మౌవూద్ రజి మహా ప్రవక్త (స) మృతి చెందుటకు ముందు కూడ ఇలాంటి సంఘటన చోటు చేసుకున్నట్లుగా ప్రస్తావించారు. వారు రజి ప్రస్తావించిన సంఘటన కూడ ఇదే విధముగా ఉన్నది, ఇది బదర్ యుద్ధానికి చెందిన ఘటన కాదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందడానికి సమీప సమయంలో చోటు చేసుకున్న ఘటన అని పేర్కొన్నారు. ఇక్కడ పేర్కొన ఘటనను పోలినట్లు ఉన్నది. వారు రజి ఇలా తెలిపారు.

"మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) మరణ సమయం దగ్గర పడినప్పుడు, హుజూర్ తమ సహచరులను ఏకం చేసి 'నేను మీలాగే మనిషినే. మీ హక్కులను నెరవేర్చడంలో కొన్ని లోపాలు ఉండి ఉండవచ్చు మరియు నేను మీకు హాని కలిగించి ఉండవచ్చు. కావున సర్వశక్తి వంతుడైన అల్లాహ్ ముందు మీరు నాపై దావా వేసే బదులు, నేను మీలో ఎవరికైనా ఏదైనా హాని కలిగించినట్లయితే, వారు ఈ లోకంలోనేనాతో ప్రతీకారం తీర్చుకోవచ్చును " అని అన్నారు. "సహాబాలకు మహా ప్రవక్త పట్ల ఉన్నటు వంటి అమితమైన ప్రేమాభిమానాల వలన మహా ప్రవక్త (స) పలికిన మాటలు విన్న తరువాత వారి హృదయాలు ఎంతగా నొచ్చుకున్నాయో, వారు ఎంతటి భావోద్వేగానికి గురైనారో ఊహించవచ్చు. ఇది నిజంగా జరిగింది. సహచరులు భావోద్వేగానికి గురయ్యారు. వారి కళ్లలో నుంచి నీళ్లు కారడంతో మాట్లాడటం కష్టంగా మారింది. కాని ఒక సహచరుడు నిలబడి, 'ఓ అల్లాహ్ ప్రవక్తా (స)! నేను ఎవరికైనా ఏదైనా హాని కలిగించినచో ప్రతికారం తీర్చుకోవచ్చును అని మీరు అంటున్నారు కావున నేను మీ నుండి ఒక విషయంలో ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటున్నాను' అని అన్నాడు. అందుకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం 'అవును, తీసుకోవచ్చును కానిత్వరగా చెప్పు, నేను మీకు ఏమి హాని చేసాను?' అని అడిగారు. అప్పుడు ఆ సహచరుడు ఇలా అన్నాడు, 'ఓ అల్లాహ్ ప్రవక్తా! ఫలాన యుద్ధంలో, మీరు సైనికులను క్రమబద్ధీకరిస్తున్నారు. ఆ క్రమంలో మీరు ఒక వరుస తరువాత మరొక వరుసలోకి వెళ్ళుచున్నారు. మీరు (స) అలా ముందుకు వెళ్లడానికి వరుసను దాటినప్పుడు, మీ మోచేయి నా వీపును తాకింది. ఈ రోజు నేను అందుకు ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటున్నాను.' సహచరులు ఇలా అంటారు, 'మేము కోపంతో ఖడ్గాలను తీయడం ప్రారంభించాము, మరియు మా కళ్ళు కోపంతో రక్తం కారుతున్నాయి. ఆ సమయంలో దైవప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం మా మధ్యలో లేకుంటే, మేము ఆ అనుచరుడిని ముక్కలుగా నరికివేసి ఉండేవాళ్లం.'అయితే, దైవప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం అతని వైపు తిరిగి, 'ఇదిగో, నీ ప్రతీకారం తీర్చుకో, నీ మోచేయితో నన్ను కూడ అదే విధముగా కొట్టుము అని అన్నారు.అప్పుడు ఆ అనుచరుడు 'ఓ అల్లాహ్ ప్రవక్తా! అలా కాదు. నీ మోచేయి నన్ను తాకినప్పుడు, నా వీపుపై బట్టలు లేకుండెను. కాని మీ వీపు భాగం మీ చొక్కాతో కప్పబడి ఉంది, అని అన్నారు. అందుకు దైవ ప్రవక్త (స)ఇలా అన్నారు, 'ఈ వ్యక్తి తన ప్రతీకారం తీర్చుకోవడానికి నా వీపు నుండి నా చొక్కా ఎత్తండి.' అని అనుచరులను ఆదేశించారు. అనుచరులు దైవ ప్రవక్త (స) వీపు నుండి చొక్కాను ఎత్తినప్పుడు.ఆ అనుచరుడు వణుకుతున్న పెదవులతో, ప్రవహించే కన్నీళ్లతో, ముందుకు సాగి, ఆప్యాయతతో, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లంను ఆలింగనం చేసుకొని వీపును ముద్దాడాడు మరియు ఇలా అన్నాడు, 'ఓ అల్లాహ్ ప్రవక్తా! ఈ ధీనుడు ఏంటి? ప్రతీకారం తీర్చుకోవడం ఏంటి?.

హుజూర్ (స) ద్వారనే ఇక హుజూర్ (స) సమయం సమీపించినది అని నేను తెలుసుకున్నప్పుడు, ఊహించుకున్నప్పుడు నా రోమాలు నిక్కబొడిచాయి. అందుకే సకల శుభాలకు నిలయమైన హుజూర్ (స) గారి శుభప్రదమైన శరీరాన్ని నా నోటితో ఒక్కసారైన ముద్దాడాలని భావించాను. కావున ఆ రోజు మీ మోచేయి తగలడాన్ని ఒక సాకుగా చెప్పి నేను నా లక్ష్యాన్ని నెరవేర్చుకున్నాను. ఈ చివరి క్షణాలలోనైన నేను మిమ్ములను ముద్దాడాలని భావించాను. ఓ రసూలుల్లాహ్ మోచేయి తాకడం ఏమిటి?. మా సర్వం మీ కొరకు అంకితం. నేను మిమ్ములను ముద్దుపెట్టుకునే అవకాశం లభించేలా దీన్ని సాకుగా ఉపయోగించాను.' సహచరులు, ఒకానొక సమయంలో, ఈ వ్యక్తిని చంపడానికి సిద్ధంగా ఉన్నారు మరియు వారు చెప్పిన దానికి ఆగ్రహానికి గురయ్యారు. కాని తరువాత జరిగిన దృష్యాన్ని చూసి వారి మనస్సులో అందుకు భిన్నమైన కోరిక ఉందని గ్రహించిన తర్వాత, 'మా అందరికీ మాపైనే కోపం వచ్చింది, మా ప్రియమైన ప్రవక్తను ముద్దు పెట్టుకోవాలనే ఆలోచన మాకు ఎందుకు రాలేదో అని చింతించాము.

హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా పేర్కొన్నాడు, "వారు (స) మన మా మార్గదర్శకులు, మన నాయకులు (పవిత్ర ప్రవక్త), వారు (స) జీవితంలోని ప్రతి అంశంలో మనకు ఒక ఉదాహరణగా నిలిచారు. అలాంటి ఉదాహరణ మరే ఇతర ప్రవక్తలోనూ మనకు కనిపించదు." (ఉస్వా-ఎ-హసనా, అన్వర్-ఉల్-ఉలమ్, సంపుటి 17, పేజీలు. 128-130)

బద్ర్ యుద్ధంలో సహచరుల నినాదాల గురించి, సంకేతాలను గూర్చి హజ్రత్ ఉర్వహ్ బిన్ జుబైర్ రజి ఇలా పేర్కొన్నాడు: "యుద్ధం జరిగిన రోజు, ముహాజిరిన్ యొక్క నినాదం 'యా బను అబ్దుర్ రెహ్మాన్'." ఖజరాజ్ తెగ వారి నినాదం 'యా బాను అబ్దుల్లా' అయితే ఔస్ యొక్క నినాదం, 'యా బానూ ఉబైదుల్లా'. మహా ప్రవక్త (స) తమ అశ్వికదళానికి 'ఖైలుల్లా' అని పేరు పెట్టారు. మరొక కథనం ప్రకారం ఆ రోజు అందరి నినాదం: ఓ మన్సూర్ అమిత్! అనగా 'ఓ మన్సూర్! వారిని చంపండి."" (సుబుల్ అల్-హుదా వా అల్-రషద్, బాబ్ ఘజ్వా బదర్ అల్-కుబ్రా, సంపుటి 4, పేజి. 44, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా బెహ్రూత్ 1993).

మరొక కథనం ప్రకారం, బదర్ యుద్ధంలో, మదీనా యొక్క అన్సార్ల నినాదం, లేదా గుర్తుగా"అహద్, అహద్" అని, రాత్రి చీకటిలో లేదా భీకర యుద్ధ సమయంలో, ఈ నినాదం ద్వారా వారిని అన్సార్లుగా గుర్తించడానికి ఇది ఎంపిక చేయబడింది. అదేవిధంగా, ముహాజిరిన్ యొక్క నినాదం లేదా గుర్తింపు యా" బను అబ్దుర్ రెహ్మాన్."" (అల్-సిరాతుల్-హలబియా, సంపుటి 2, పేజి. 242, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బెహ్రూత్ 2002)

యుద్ధానికి సంబంధించి మహా ప్రవక్త (స) మార్గదర్శకత్వం గురించి మరిన్ని వివరాలు ఈ క్రింది విధంగా పేర్కొనబడ్డాయి: ప్రవక్త సైనిక వరుసలను క్రమబద్ధీకరించిన తరువాత తమ సహచరులతో ఇలా అన్నారు, "నేను అనుమతినిచ్చే వరకు మీరు దాడి చేయవద్దు. , శత్రువు మీ దగ్గరికి వచ్చినప్పుడు వారిపై బాణాలు వేస్తూ వారిని వెనక్కి తరలించండి, ఎందుకంటే దూరం నుండి వేసిన బాణాలు సాధారణంగా పనికిరానివిగా నిరూపించబడతాయి మరియు బాణాలు వృధాగా వెళ్తాయి. అదేవిధంగా, శత్రువు చాలా దగ్గరగా వచ్చిన తరువాతయే మీరు మీ ఖడ్గాలకు పని చెప్పండి.

మహా ప్రవక్త (స) చేసిన ఉపన్యాసం ప్రస్తావన కూడ ఉంది.మహా ప్రవక్త (స) సహచరులకు ఒక ఉపన్యాసం ఇచ్చారు, అందులోవారు జిహాద్ వైపు దృష్టిని ఆకర్షించారు. మరియు సహనాన్ని పాటించమని ఆజ్ఞాపించారు. ఆ తర్వాత ఆయన ఇలా అన్నారు, "కష్ట సమయాల్లో ఓపికగా ఉండటం ద్వారా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆ కష్టాలను తొలగిస్తాడు మరియు దుఃఖం నుండి మోక్షాన్ని ఇస్తాడు." (అల్-సిరాహ్ అల్-హలబియా, బాబ్ జిక్ర్ అల్-మఘజియా సంపుటి 2 పేజి 221, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా 2002బీ, తారిఖ్ అల్-తబారి, సంపుటి 2 పేజి. 32, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా బెహ్రూత్)

మరొక సందర్భంలో, మహా ప్రవక్త (స) చేసిన ఈ ఉపన్యాసం వివరాలు ఈ క్రింది విధంగా నమోదు చేయబడ్డాయి: మహా ప్రవక్త (స) సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను స్తుతించి, మహిమపరచి, ఆపై ఇలా అన్నారు, "సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మిమ్మల్ని ప్రేరేపించే దాని వైపు నేను మిమ్మల్ని ప్రేరేపిస్తాను మరియు అతను మిమ్మల్ని నిషేధించిన దాని నుండి నేను మిమ్మల్ని నిషేధిస్తున్నాను. సర్వశక్తిమంతుడైన అల్లాహ్, అందరికంటే సర్వోన్నతుడు మరియు ఉన్నతమైనవాడు, సత్య సందేశాన్ని మీకు అందజేస్తాడు. అతను సత్యాన్ని ఇష్టపడతాడు మరియు సద్గురువుల కంటే తన సమీపంలో ఉన్నతమైన స్థానాలను అనుగ్రహిస్తాడు. దీనితో పాటు, వారిని గూర్చిచర్చించుకోవడం జరుగుతుంది. ఒకరినొకరు రాణించడంలో ఒకరికొకరు ప్రయత్నిస్తారు. ఈ రోజు, మీరు సత్యం యొక్క అనేక స్థాయిల స్థాయికి చేరుకున్నారు మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన సంతోషం కోసం చేసే వాటిని మాత్రమే అంగీకరిస్తాడు. కష్ట సమయాల్లో సహనం చూపడం వలన అల్లాహ్ దుఃఖాన్ని తొలగించి, బాధ నుండి రక్షిస్తాడు. మీరు దానితో పరలోకంలో మోక్షాన్ని పొందుతారు, దాని ద్వారా (అంటే సహనం చూపడం ద్వారా) మీరు మోక్షాన్ని పొందుతారు. అల్లాహ్ యొక్క ప్రవక్త మీ మధ్యలో ఉన్నారు, అతను మిమ్మల్ని హెచ్చరిస్తాడు మరియు అల్లాహ్‌కు భయపడమని ఆజ్ఞాపించాడు, అల్లాహ్ మీ విషయంలో కోపానికి గురి అయ్యే విషయాల నుండి మీరు దూరంగా ఉండండి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఇలా పేర్కొన్నాడు: లమఖ్తుల్లాహి అక్బరూ మిన్ మఖ్తికుం అన్ఫుసకుం (అల్ మోమినూన్: 11) అనగా 'మీ పట్ల మీకున్న రాగద్వేషాల కంటే అల్లాహ్‌కు ఉండే రాగద్వేషాలు ఎక్కువ.' దైవ గ్రంథంలో ఆయన మీకు

ఆజ్ఞాపించిన దాని వైపు చూడుము. అతను మీకు తన సంకేతాలను చూపించాడు మరియు అవమానాల తర్వాత మీకు గౌరవం ఇచ్చాడు. అల్లాహ్‌ను గట్టిగా పట్టుకోండి, తద్వారా అతను మీ పట్ల సంతోషిస్తాడు. ఈ స్థలంలో మీ ప్రభువు మీకు పెట్టిన పరీక్షను నెరవేర్చండి. ఫలితముగా అల్లాహ్ మీతో చేసిన వాగ్దానం ప్రకారం మీరు అతని దయ మరియు క్షమా గుణాలకు అర్హులు అవుతారు. ఆయన వాగ్దానం చేసేది నిజం, అతని మాట సత్యం, అతని శిక్ష కఠినమైనది. మీరు మరియు నేను స్వయం జీవనాధారమైన అల్లాహ్‌తో ఉన్నాము. అతని అనుగ్రహంతో జీవిస్తున్నాము. మా విజయం కోసం మేము ఆయనను ప్రార్థిస్తాము, మేము అతని సాన్నిహిత్యాన్ని గట్టిగా పట్టుకుంటాము మరియు అతనిపై మేము పూర్తి విశ్వాసాన్ని ఉంచుతాము. మనమందరం ఆయన వద్దకే తిరిగి వెళ్ళుతాము. . సర్వశక్తిమంతుడైన అల్లా మనందరికీ మరియు ముస్లింలందరికీ క్షమాపణ ప్రసాదిస్తాడు. (సుబుల్ అల్-హుదా వా అల్-రషద్, బాబ్ ఘజ్వాతు బద్ర్ అల్-కుబ్రా, వాల్యూం. 4 పేజి. 34, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బీరుట్ 1993) ఇది వివరణాత్మక వెర్షన్.

యుద్ధ సమయంలో, మహా ప్రవక్త (స) కొంతమంది వ్యక్తులను చంపడాన్ని నిషేధించారు. ఈ విషయంలో, హజ్రత్ ఇబ్న్ అబ్బాస్ రజి ఇలా పేర్కొన్నారు, "బద్ర్ యుద్ధం రోజున, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం తన సహచరులను ఉద్దేశించి ఇలా అన్నారు: 'బనూ హాషిమ్ మరియు మరికొంత మంది ఖురైష్‌లతో పాటు బలవంతంగా యుద్ధంలో పాల్గొన్నారని నేను తెలుసుకున్నాను. వారు వారి స్వంత ఇష్టానుసారం రాలేదు పైగా మనకు కు వ్యతిరేకంగా పోరాడటానికి వారికి ఏ మాత్రం ఇష్టంలేదు. కావున మీలో ఎవరికైన బను హాషిమ్ నుండి ఎవరినైనా ఎదురైనచో మీరు అతనిని చంపకూడదు. ఎవరికైన అబూ అల్-బఖ్తరీ ఎదురు పడినచో ఎవరు అతన్ని చంపకూడదు . అబ్బాస్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ (పవిత్ర ప్రవక్త యొక్క పిన్నాన) ఎవరికి ఎదురుపడినా అతనిని కూడ ఎవరు చంపకూడదు. వీరందరు బలవంతముగా ఖురైష్‌లకు తోడుగా వచ్చారు. '" హజ్రత్ ఇబ్న్ అబ్బాస్ మరింత వివరిస్తూ, ఆ సమయంలో "హజ్రత్ అబూ హుజైఫా బిన్ ఉత్బా రజి ఇలా వ్యాఖ్యానించాడు, 'మేము మా తండ్రులను, కొడుకులను, సోదరులను మరియు ఇతర బంధువులను చంపుకోవాలి కాని అబ్బాస్‌ను విడిచిపెట్టాలా? అల్లా ప్రమాణం! నాకు అబ్బాస్ ఎదురుపడినచో నేను ఖచ్చితంగా అతని జీవితాన్ని నా ఖడ్గంతో అంతం చేస్తాను. హజ్రత్ ఉమర్ ఇలా అన్నారు, "ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లంకు ఈ విషయం తెలిసినప్పుడు వారు (స) ఓ అబూ హఫస్ అని పిలిచారు. అల్లాహ్ ప్రమాణం! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ రోజే మొదటి సారిగా నన్ను అబూ హఫస్ అనే బిరుదో పలిచారు. మొత్తానికి హుజూర్ (స) హజ్రత్ ఉమర్ రజితో ఇలా అన్నారు. ' "అల్లాహ్ ప్రవక్త యొక్క పిన్నాన్న ఖడ్గంతో వధించబడునా?" హజ్రత్ ఉమర్ రజి ఇలా సమాధానం ఇచ్చారు "ఓ అల్లాహ్ సందేశహరుడా! మీరు నాకు అనుమతిని ఇచ్చినచో నేను అతని తలను అనగా అబూ హుజైఫా నరికి తీసుకవచ్చెదను. అల్లాహ్ ప్రమాణం! అతను (అనగా అబూ హుజైఫా) కపటత్వం సంకేతాలను చూపించాడు, "అనంతరం, అబూ హుజైఫా రజి ఇలా వినిపించేవాడు. "ఆ రోజు నేను పలికిన మాటల కారణంగా నేను నిరంతరం ఇబ్బంది పడ్డాను. అందుకు నా బలిదానం ప్రాయశ్చిత్తంగా ఉపయోగపడుతుందని నేను ఆశించాను .ఈ క్రమంలో ఎప్పుడూ ఆత్రుతగా ఉండేవాడిని." అబూ హుజైఫా రజి యమమా యుద్ధంలో వీరమరణం పొందారు. (సీరత్ ఇబ్న్ హిషామ్, పేజి 429, బాబ్ ఘజ్వా బదర్, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బెహ్‌రూత్ 2001)

ఈ విషయాన్నే ఎంతో వివరణాత్మకముగా హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ రజి ఇలా వ్రాశారు: 'ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను ఉద్దేశించి ఇలా అన్నారు: ""ఖురైష్ సైన్యంలో తమ ఇష్టానుసారంగా కాకుండా ఖురైష్ నాయకుల ఒత్తిడి వలన ఈ యుద్ధంలో పాల్గొన్న కొందరు వ్యక్తులు ఉన్నారు. వాళ్ళు మనకు శత్రువులు కాదు. అదేవిధంగా, మనం మక్కాలో కష్టాలను అనుభవిస్తున్న తరుణంలో మనతో ఉదారతతో వ్యవహరించిన వారు కొందరు కూడ ఈ సైన్యంలో ఉన్నారు, కావున వారు మనకు అందించిన ఉపకారానికి తిరిగి పరోపకారం చెల్లించడం మన బాధ్యత. కావున ఏ ముసల్మానుడైన అటువంటి వ్యక్తిని లొంగదీసుకుంటే, అతనికి ఎటువంటి హాని కలిగించకూడదు. ఈ క్రమంలో హుజూర్ (స) ప్రత్యేకించి మొదటి వరుసలో అబ్బాస్ బిన్ అబ్దుల్-ముత్తాలిబ్ పేరును ప్రస్తావించారు మరియు రెండవవరుస వ్యక్తులలో, అబూ అల్-బఖ్తరీ పేరును పేర్కొన్నారు, వారిని చంపకూడదని ఆదేశించారు. (దీనికి కారణం వారు ముస్లింలకు సహాయం చేయడం మరియు వారికి సౌలభ్యం కల్పించారు) అయినప్పటికీ, యుద్ధంలో చోటు చేసుకున్న కొన్ని పరిణామాల వలన అబూ అల్-బఖ్తరీని మరణం నుండి తప్పించలేక పోయారు. కాని తనను హతమార్చకూడదని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముసల్మానులకు ఆదేశించిన విషయంను మాత్రం అతడు తెలుసుకున్నాడు. (సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) సాహెబ్జాదహ్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పుట 360-361).

చరిత్రలో పొందుపర్చిన విషయమేమనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కోసం ఏర్పాటు చేసిన గుడారంలో హుజూర్ (స) దుఆలు చేస్తూ ఉండిపోయారు. హజ్రత్ అబూ బకర్ రజి కూడా హుజూర్ (స)తో ఉన్నారు, ఆ డేరాకు హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజి నేతృత్వంలో అన్సార్ల బృందం కాపాలాగా నిలిచింది. (అల్-సిరాహ్ అల్-హలబియా, జిక్ర్ మఘజియా, సంపుటి 2, పేజి. 221, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బెహ్‌రూత్ 2002)

హజ్రత్ ఇబ్న్ అబ్బాస్ రజి ఇలా నివేదించారు, "బదర్ రోజున, హుజూర్ (స) తమ గుడారంలో ఉన్నప్పుడు, అల్లాహ్ తాలాతో ఈ విధముగా దుఆ చేశారు. అల్లాహుమ్మా ఇన్ని అన్‌షుదుక అహదక వవఅదక అల్లాహుమ్మా ఇన్ షిఇత లం తుఅబద్ బఅదల్ యౌమి. అనగా ఓ అల్లాహ్, నేను నీకునీవు చేసిన వాగ్దానం మరియు శుభవార్తల ప్రమాణం చేస్తున్నాను, ఓ అల్లాహ్, ఒకవేళ నీవే ముసల్మానులను నాశనం చేసినచో ఈ రోజు తర్వాత మరెవ్వరు కూడ నిన్ను ఆరాదించువారు ఈ భూమిపై ఉండదు.

ఆ సమయంలో, హజ్రత్ అబూ బకర్ రజి మహా ప్రవక్త (స) చేతిని పట్టుకున్నారు. ఆపై ఇలా విన్నవించుకున్నారు. 'ఓ అల్లాహ్ ప్రవక్త, ఇక చాలు, మీరు మీ ప్రభువును ప్రార్థించడంలో చాలా ప్రాధేయపడ్డారు,' ఆ సమయంలో వారు (స) కవచం ధరించారు. అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కవచాన్ని ధరించారు.

హుజూర్ (స) గుడారం నుండి బయటికి వచ్చారు. ఆ సమయంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ సూక్తిని పఠిస్తున్నారు. సయుహ్‌జముల్ జమఉ వ యువల్లూన ద్దుబుర బలిస్సాఅతు మౌఇదు హుం వస్సాఅతు అద్‌హా వ అమర్రు (అల్ ఖమర్ : 46-47) అనగా 'వీరంతా త్వరలో ఓటమిని ఎదుర్కొని వెనుదిరుగుతారు. ఇది చాలా తీవ్రమైన మరియు చేదు ఘట్టం. ఈ సమయాన్ని గుర్చియే వారు హెచ్చరించబడ్డారు. ఈ సమయంల చాలా కఠినమైన మరియు క్లిష్టమైన సమయం. (సహీ బుఖారి కితాబుల్ జిహాద్ వస్సిరు బాబ్ మా ఖబలు ఫీ దర్ఇ న్నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లం వల్ ఖమీస్ ఫిల్ హర్‌బి హదీస్ 2915)

హజ్రత్ అబ్దుల్లా బిన్ అబ్బాస్ రజి ఇలా కొనసాగిస్తున్నారు, "హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి నాతో బదర్ యుద్ధం రోజున ఇలా అన్నారు. దైవ ప్రవక్త (స) విగ్రహారాధకుల వైపు చూశారు. వారి సంఖ్య 1000 వరకు ఉన్నది. , హుజూర్ సహచరులు మాత్రం 319 ఉన్నారు. . అల్లాహ్ యొక్క ప్రవక్త ఖిబ్లా వైపు తిరిగి, తమ చేతులు చాచి, అల్లాహ్ తో బిగ్గరగా ఇలా దుఆ చేశారు.

అల్లాహుమ్మ అన్‌జిజ్‌లీ మా వఅత్తని అల్లాహుమ్మా ఆతి మా వఅత్తని అల్లాహుమ్మా ఇన్ తుహ్లిక్ హాజిహిల్ ఇసాబత మిన్ అల్‌లిల్ ఇస్లామి లా తుఉబద్ ఫిల్ అర్‌జి. అనగా ఓ అల్లాహ్! నీవు నాతో చేసిన ప్రమాణాన్ని పూర్తి చేయుము. ఓ అల్లాహ్ ! నీవు నాతో చేసిన వాగ్దానాన్ని నాకు ప్రసాదించుగాక. ఓ అల్లాహ్,ఒకవేళ నీవు ఈ ముస్లిం సమాజాన్ని నాశనం చేసినచో ఈ భూమిపై నిన్ను ఆరాధించుటకు ఎవరు మిగలరు.

ఖిబ్లాకు ఎదురుగా నిలబడి, రెండు చేతులను పైకి ఎత్తి నిరంతరం అల్లాహ్‌ను గట్టిగట్టిగా పిలుస్తూ దుఆలు చేయసాగారు. ఈ క్రమంలో హుజూర్ (స) దుప్పటి హుజూర్ (స) భుజాలపై నుండి క్రింద పడిపోయేది. హజ్రత్ అబూబకర్ రజి దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి, హుజూర్ (స) దుప్పటిని ఎత్తి, దానిని తిరిగిహుజూర్ (స) భుజాలపై వేసేవారు. ఆ తరువాత హజ్రత్ అబూ బకర్ రజి హుజూర్ (స)ను వెనుక నుండి ఆలింగనం చేసుకుని, ఇలా విన్నవించుకున్నారు. 'ఓ అల్లాహ్ ప్రవక్తా! మీ ప్రభువు ముందు మీరు వేదనతో చేసిన ప్రార్థనలు మీకు సరిపోతాయి. అల్లాహ్ మీతో చేసిన వాగ్దానాలను తప్పకుండా నెరవేరుస్తాడు.' అప్పుడు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ క్రింది సూక్తిని అవతరించాడు. ఇజ్ తస్తఘీసూన రబ్బకుం ఫస్తజాబలకుం అన్ని ముమిద్దుకుం బి అలఫిన్ మ్మినల్ మలాఇకతి ముర్‌దిఫూన్ (అన్‌ఫాల్: 10) అనగా "మీరు మీ ప్రభువు సహాయాన్ని వేడుకున్నప్పుడు, అతడు మీ విన్నపాన్ని ఈ వాగ్దానంతో స్వీకరించాడు.అనగా "నేను ఒకరినొకరు అనుసరించే వెయ్యి మంది దేవదూతలతో మీకు సహాయం చేస్తాను." ఆ విధంగా, అల్లాహ్ దైవదూతలతో దైవ ప్రవక్తకు సహాయం చేశాడు." ఈ కథనం సహీహ్ ముస్లిం నుండి. (సహీహ్ ముస్లిం, కితాబ్

అల్-జిహాద్ వా అల్-సైర్ బాబ్ అల్-ఇమ్దాద్ బి అల్-మలాఇకాహ్ ఫి ఘజ్వా బదర్ వా అబాహా అల్-ఘనాయిామ్, హదీస్ 4588).

ఈ సంఘటన గురించి హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ రజి తమ పుస్తకంలో ఈ క్రింది పదాలలో రాశారు: హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ గుడారానికి వెళ్ళి ప్రార్థనలలో నిమగ్నమయ్యారు. హజ్రత్ అబూ బకర్ రజి కూడా హుజూర్ (స)తో పాటు ఉన్నారు. అదే విధముగా సఅద్ బిన్ ముఆద్ రజి ఆధ్వర్యంలో అన్సార్ల బృందం గుడారం చుట్టూ కాపలాగా నిలబడింది. కొద్దిసేపటి తర్వాత, యుద్ధ రంగంలో అలజడి చెలరేగింది, ఖురైషులు పూర్తి స్థాయిలో దాడిని ప్రారంభించినట్లు తెలుస్తుంది. . ఆ సమయంలో, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో ఉద్వేగభరితంగా ఏడుస్తూ, చేతులు చాచిఅల్లాహ్ తో దుఆలు చేశారు. ఆ తీవ్ర వేదనతో ఇలా దుఆ చేశారు. అల్లాహుమ్మ ఇన్ని అన్షదుక వ వఅదక అల్లాహుమ్మా ఇన్ తుహ్లిక్ హాజిహిల్ ఇసాబత మిన్ అహ్లిల్ ఇస్లామీ లా తుఅబద్ ఫిల్ అర్జి. ఓ అల్లాహ్! నీ వాగ్దానాలను నెరవేర్చుము.. ఓ నా యజమాని! నేడు, ఈ ముస్లింల పక్షం యుద్ధరంగంలో నాశనమైతే, ఈ భూమిపై నిన్ను ఆరాధించే వారు ఎవరూ ఉండరు." ఆ సమయంలో, హుజూర్ (స) చాలా వేదనలో ఉన్నారు, కొన్నిసార్లు హుజూర్ (స) సాష్టాంగంలో పడిపోయేవారు. మరియు కొన్నిసార్లు హుజూర్ (స) లేచి నిలబడి ఆవేధనతో దుఆలు చేసేవారు. ఆ క్రమంలో హుజూర్ (స) దుప్పటి హుజూర్ (స) భుజాల నుండి క్రింద పడిపోయేది. హజ్రత్ అబూ బకర్ రజి దానిని తీసుకొనిహుజూర్ (స) భుజాలపై వేసేవారు. హజ్రత్ అలీ రజి ఇలా తెలిపారు. యుద్ధ సమయంలో, నాకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గుర్తుకువచ్చేవారు. కావున నేను హుజూర్ (స) గుడారం వైపు పరిగెత్తేవాడిని, అలా అక్కడికి వెళ్ళినప్పుడల్లా, హుజూర్ (స) సాష్టాంగపడి ఏడుస్తు ఉండడాన్ని చూసేవాడిని. ఆ సమయంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం యా హయ్యూ యా ఖయ్యూమ్ , యా హయ్యూ యా ఖయ్యూమ్ ఈ పదాలను నిరంతరం పునరావృతం చేయడాన్ని కూడా నేను విన్నాను. అనగా "ఓ నా నిత్య సజీవ దేవా! ఓ నా ప్రాణమిచ్చే గురువు!" మహా ప్రవక్త (స) గారి ఈ స్థితికి హజ్రత్ అబూ బకర్ రజి చాలా కలత చెందేవారు. కొన్నిసార్లు ఆకస్మికంగా, 'ఓ అల్లాహ్ ప్రవక్తా! నీ కోసం నా తల్లి దండ్రులు బలి అవుతారు కదా! చింతించకండి, అల్లా తన వాగ్దానాలను ఖచ్చితంగా నెరవేరుస్తాడు.' అని అనేవారు. అయినప్పటికీ, ఈ క్రింది పర్షియన్ సామెత ప్రకారం, హర్కే ఆరిఫ్ తరాస్తూ తర్సాం తర్" అనగా ఎవరు ఎంత దైవజ్ఞానాన్ని కల్గియుంటారో వారు అంతగా దైవానికి భయపడుతుంటారు. అనట్లుగా ఏడుస్తూ మరియు విలపిస్తూ తన ప్రార్థనలలో నిరంతరం నిమగ్నమై ఉండేవారు. (సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పుట 361)

తవక్కుల్"అంటే ఏమిటి? అనే విషయాన్ని వివరిస్తూ హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఈ విధముగా పేర్కొన్నారు. """బద్ర్ యుద్ధంలో మహా ప్రవక్త (స) సహచరులను కొన్ని శ్రేణులలో నిలబెట్టారు. వారిని సరైన స్థానాల్లో నిలబెట్టారు. ఎలా పోరాడాలో వారికి సూచించారు. ఆ తరువాత, హుజూర్ (స) ఎత్తైన వేదికపై కూర్చుని దుఆలు ప్రారంభించారు. అంతేగాని అనుచరులను మదీనాలో ఒంటరిగా వదిలి వేసి, తామొక్కరే అక్కడ కూర్చొని దుఆలు చేయలేదు. వాస్తవానికి, హుజూర్ (స) మొదట సహచరులను యుద్ధభూమికి తీసుకువచ్చారు, వారిని వారి స్థానాలలో నిలబెట్టారు. వారికి వివిధ సూచనలను ఇచ్చారు. ఆ తర్వాతయే హుజూర్ (స) గుడారం వద్దకు చేరుకొని దుఆలు ప్రారంభించారు. ఇది దేవునిపై గల నమ్మకం. ఇలా వ్యవహరించాలి. (తఫ్సీర్-ఎ-కబీర్, వాల్యూం. 6, పేజి. 541)

మరో మాటలో చెప్పాలంటే, సాధనాలను ఉపయోగించుకోవడం మరియు ఎవరైనా చేయగలిగినదంతా చేయడం, ఆపై ప్రార్థనలో నిమగ్నమై ఉండటమే "తవక్కుల్" అని పిలుస్తారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: "పవిత్ర ఖురాన్‌లో, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం అవిశ్వాసులపై విజయం సాధిస్తారని పదేపదే వాగ్దానం చేయబడింది, కాని ఇస్లాం యొక్క మొదటి యుద్ధం అయిన బదర్ యుద్ధం ప్రారంభమైనప్పుడు, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం (స) ఆవేదనతో దుఆలు చేయడం ప్రారంభించారు. దుఆలు చేయునప్పుడు హుజూర్ (స) నోటి నుండి ఈ పదాలు వెలువడినాయి. అల్లాహుమ్మ ఇన్ అహ్లక్‌త హాజిహిల్ ఇసాబత ఫలణ్ తుఉబద ఫిల్ అర్జి అబదన్. అనగా ఓ అల్లాహ్, ఒకవేళ నేడు నీవు ఈ సమూహాన్ని (కేవలం 313 మంది ఉన్నటు వంటి సమూహాన్ని ) నాశనం చేసినచో ప్రళయ కాలం వరకు ఎవరు కూడ నిన్ను ఆరాధించరు. దైవ ప్రవక్త (స) నోటి నుండి ఈ మాటలు విన్న హజ్రత్ అబూ బకర్ రజి, 'ఓ అల్లాహ్ యొక్క ప్రవక్తా!, మీరు ఎందుకు అంత కంగారు పడుతున్నారు? దేవుడు మీకు విజయాన్ని అందిస్తానని గట్టి వాగ్దానం చేసాడు' కదా! అని గుర్తు చేశారు. అందుకు హుజూర్ (స) 'అది నిజం, కానీ అతడు ఎవరి అవసరం లేని వాడు అని నేను నా దృష్టిలో ఉంచుకున్నాను.' అంటే, చేసిన వాగ్దానాన్ని తప్పకుండా నెరవేర్చాలి అనే నిబద్ధత దేవునికి ఉండదు. (బరాహీన్-ఎ-అహ్మదీయా భాగం 5 అనుబంధం, రూహానీ ఖజాయిన్ సంపుటి 21, పుట 255-256).

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ స్వయం సమృద్ధి గలవాడు, కాబట్టి ప్రతి ఒకరు ఎల్లప్పుడూ ఈ వాస్తవాన్ని గురించి భయపడుతూ ఉండాలి.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం తమ గుడారంలో ప్రార్థిస్తున్న సమయంలో, హుజూర్ (స) ఒక్కసారిగా నిద్రమత్తులోకి జారిపోయారు, ఆ తరువాత ఒక్కసారిగా మేల్కొన్నారు, ఇలా అన్నారు. "ఓ అబూ బకర్ , సంతోషించండి! నీ ప్రభువు సహాయం వచ్చింది. చూడండి, జిబ్రాయిల్ గుర్రం మీద వచ్చాడు, తన గుర్రం పగ్గాలను గట్టిగా పట్టుకున్నాడు, అతని పాదాలు దుమ్ముతో కప్పబడి ఉన్నాయి. (సిరత్ ఇబ్న్ హిషామ్, పేజి 428 దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బీరూట్ 2001) ఇది సిరత్ ఇబ్న్ హిషామ్ నుండి ఒక కథనం.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నట్లు మరొక కథనంలో పేర్కొనబడింది, "ఓ అబూబకర్, సంతోషించు! ఇదిగో పసుపు తలపాగా ధరించిన జిబ్రాయిల్. అతను స్వర్గం మరియు భూమి మధ్య తన గుర్రాలకు పగ్గాలు పట్టుకున్నాడు. అతను భూమికి చేరుకున్నప్పుడు, అతను కొద్దిసేపు నా ముందు అదృశ్యమయ్యాడు, ఆపై మరోసారి కనిపించాడు. అతని గుర్రాల పాదాలు దుమ్ముతో కప్పబడి ఉన్నాయి. మరియు అతను ఇలా అన్నాడు, 'మీరు(స) ప్రార్థన చేసిన తర్వాత, అల్లాహ్ యొక్క మద్దతు ఇప్పుడు మీ (స) వద్దకు వచ్చింది. (సబీలుల్ హుదా వర్రిషాద్ సంపుటి 4, పుట 37 జికర్ ఘర్వ్ బదర్ అల్-కుబ్రా, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా,బెహ్రూత్).

హుజూర్ (స) బదర్ యుద్ధంలో పాల్గొనడం మరియు యుద్ధభూమిలో హుజూర్ (స) వ్యక్తిగత ప్రమేయానికి సంబంధించి, ఇలా పేర్కొనడం జరిగింది.

మహా ప్రవక్త (స) బదర్ యుద్ధంలో జుబైర్రా బిన్ అల్-అవ్వామ్ రజిను కుడి వైపుకు, మిక్దాద్రా బిన్ అమర్ రజిను ఎడమ వైపున మరియు కైస్ బిన్ అబీ స'సాఖా రజిను పదాతిదళానికి నియమించారని వ్రాయబడింది.. సైన్యం యొక్క మొత్తం నాయకత్వం మహా ప్రవక్త (స) చేతుల్లోనే ఉంది. మహా ప్రవక్త (స) ముందు వరుసలో ఉన్నారు మరియు సహచరులందరికీ సూచనలు ఇచ్చారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు, "నేను వారి ముందు అడుగు పెట్టే వరకు మీలో ఎవరూ ముందుకు సాగకూడదు." అదేవిధముగా, హుజూర్ (స) ఆయుధాలను ఎలా సమర్థవంతంగా ఉపయోగించాలో సలహా ఇస్తూ, ఇలా అన్నారు: "శత్రువు మీ పరిధిలోకి వచ్చినప్పుడు, మీ బాణాలనువెయ్యండి, కానీ మీ బాణాలను వీలైనంత వరకు మిగిల్చుకోండి."

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన గుడారంలోకూర్చొని దుఆ చేయు ఘటన యుద్ధం ప్రారంభం కావడానికి ముందు జరిగిన సంఘటన. ప్రవక్త యుద్ధంలో పాల్గొనలేదని అనిపించే విధంగా ఈ సంఘటన వ్రాయబడింది. నిజానికి హుజూర్ (స) యుద్ధంలో పాల్గొన్నారు, కానీ దుఆల సంఘటన యుద్ధం ప్రారంభానికి ముందు జరిగింది, దీని ఫలితంగా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దేవదూతల ద్వారా తన సహాయాన్ని పంపాడు. అయినప్పటికీ, బదర్ యుద్ధంలో పాల్గొన్న పవిత్ర ప్రవక్త (స) గురించి, హజ్రత్ అలీ రజి ఇలా పేర్కొన్నారు "బద్ర్ రోజున, మహా

**అహ్హదీస్ బోధనలు**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671)

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

**అహ్హదీస్ బోధనలు**

**"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణవేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్)

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

ప్రవక్త (స) వెనకాల మేము యుద్ధం చేసేవారము. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం శత్రువులకు చాలా దగ్గరగా ఉండేవారు. ఆ రోజు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పోరాట యోధులందరి కంటే భయంకరంగా పోరాడాడు. (దైరా మఆరిఫ్ సిరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్, సంపుటి 6 పేజి. 174 , 201, బజ్మ్ ఇక్బాల్ లాహౌర్, ఏప్రిల్ 2022)

ఖురైషులు యుద్ధభూమికి రావడం మరియు పరస్పర ఘర్షణకు సంబంధించి విభేదాలు పొడచూపడం వంటి అంశాలను గూర్చి ఈ విధముగా లిఖించబడి యున్నది. ఖురైషులు బదర్ మైదానానికి చేరుకున్నప్పుడు, మహా ప్రవక్త (స) సైన్యంలో ఎంత మంది ఉన్నారో చూడడానికి వారు ఉమైర్ బిన్ వాహబ్‌ను పంపారని వ్రాయబడింది. అలా ఉమైర్ తన గుర్రం ఎక్కి ముస్లిం సైన్యాన్ని చుట్టుముట్టాడు. అతను మక్కాలోని ఖురైష్‌ల వద్దకు తిరిగి వచ్చి ఇలా అన్నాడు: "నా అంచనా ప్రకారం వారు 300 కంటే కొంచెం ఎక్కువ లేదా తక్కువ అయి ఉండవచ్చును." అతను ముస్లిం సైన్యం వద్దకు మరల తిరిగి వెళ్లి, ఆకస్మిక దాడి కోసం మరెక్కడైన ఇంకా ఏదైన సైన్యం ఉన్నాదా? అని మళ్లీ తనిఖీ చేశాడు. ఉమైర్ బిన్ వహాబ్ తన గుర్రం మీద చాలా దూరం వరకు ప్రయాణించి చుట్టూ ప్రక్కల పరిసర ప్రాంతాలను గమనించి తిరిగి వచ్చి ఇలా అన్నాడు: "వారికి ఎలాంటి బలగాలు ఉన్నట్లు కనిపించడం లేదు, కానీ ఓ ఖురైషులారా! మీకు సంభవించే చెడు విపత్తును నేను చూస్తున్నాను. మృత్యువును వీపుపై మోసే ఒంటెలను నేను చూశాను. యాస్రబ్ ఒంటెలు మరణాన్ని తీసుకురావడం ఖాయం! వారికి రక్షణ సాధనాలు లేవు మరియు వారికి ఖడ్గాలు తప్ప వారికి ఆశ్రయం లేదు. మనలో ఒక్కొక్కరిని తమతో తీసుకెళ్లే వరకు వారు చంపబడరు. వాళ్ళు ఎంతమంది ఉన్నారో అంత మందిని చంపివేసినచో ఇక అక్కడ ఏం లాభం? కావున ఇకనైన మీకు సముచితంగా అనిపించినట్లు చేయండి అని అన్నాడు. పరిస్థితిని అంచనా వేసిన తరువాత, అతను తన స్వంత అభిప్రాయాన్ని చెప్పాడు.

ఇదంతా విన్న తరువాత, హకీమ్ బిన్ హిజామ్, ఉత్బా బిన్ రబియా వద్దకు వెళ్లి ఇలా అన్నాడు: "మీరు ఖురైష్‌లలో గౌరవనీయమైన నాయకుడు, కాబట్టి మీరు ప్రతి ఒక్కరినీ వెనక్కి తీసుకవెళ్ళి, అమర్ బిన్ అల్-హద్రమీ యొక్క హత్యకు పరిహారంను చెల్లించుము. అని అన్నాడు: అందుకు వారు "నేను అంగీకరిస్తున్నాను. కాబట్టి వెళ్లి ఇబ్న్ హంజాలాకు (అంటే అబూ జహల్‌కు- అబూ జహ్ల్ తండ్రి పేరు హంజాలా) చెప్పు అని సూచించచడం జరిగింది. ఆ విధంగా, హకీమ్ బిన్ హిజామ్ అతన్ని ఒప్పించడానికి అబూ జహల్ వద్దకు వెళ్లి ఇలా అన్నాడు: "ఉత్బా నన్ను మీ వద్దకు పంపాడు మరియు అతనుహత్యకు పరిహారాన్ని చెల్లిస్తానని చెప్పాడు, కావున మీరు ఖురైష్‌లను వెనక్కి తీసుకవెళ్ళండి. అని అన్నాడు. " అబూ జహల్ ఇలా అన్నాడు: "ఉత్బా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను చూసినప్పటి నుండి అతను భయపడ్డాడు మరియు పిరికితనం చూపిస్తున్నాడు. ఇది కుదరదు! దేవుని ప్రమాణం! అల్లాహ్ మాకు మరియు ముహమ్మద్‌కు మధ్య ఉన్న సమస్యను పరిష్కరించే వరకు మేము తిరిగి వెళ్ళము! అబూ జహల్ మరల ఇలా అన్నాడు: "ముస్లింలు మనకు ఒంటెలతో సమానం. (అంటే వారు వాటిని సులభంగా చంపేస్తారు) పైగా ముస్లింలలో అతని కొడుకు, (ఉత్బా కొడుకు ముస్లిం) ఉన్నాడు. బహుశ తన కుమారుడి వలన ఈ యుద్ధం చేయకూడదని భావిస్తున్నాడు కావచ్చును. ఉత్బా కుమారుడు హజ్రత్ అబూ హుజైఫా రజి. వారు బదర్ యుద్ధంలో ముస్లిం సైన్యంలో ఉన్నారు. అబూ జహల్ తనను పిరికివాడు అని ఎగతాళి చేశాడని ఉత్బా తెలుసుకున్నప్పుడు, ఉత్బా ఇలా అన్నాడు: "ఆ పిరికివాడు (అబూ జహ్లను సూచిస్తూ) త్వరలో పిరికివాడు ఎవరు మరియు భయపడు వాడు ఎవరు? అనే విషయం త్వరలోనే తెలుస్తుంది ." (సిరత్ ఇబ్న్ హిషామ్, 244-246 దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, మొదటి ఎడిషన్ 2001).

హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ రజి ఈ క్రింది విధంగా దీని గురించి వివరాలను పేర్కొన్నారు: "ఇప్పుడు సైన్యాలు ఒకదానికొకటి ముందు వరుసలో ఉన్నాయి యుద్ధ క్రమంలో సైన్యాలు ఎదురెదురుగా నిలిచున్నాయి. అవిశ్వాసుల సైన్యం అధికముగా ఉన్నది. ఈ సమయంలోమహా ప్రవక్త (స) ప్రార్థనలలో నిమగ్నమై ఉన్నారు. కానీ సైన్యాలు ఒకదానికొకటి ఎదురుగా వరుసలలో ఉన్నప్పుడు, యుద్ధం ప్రారంభమైనప్పుడు మాత్రం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధభూమిలో ఉన్నారు. ఇలా అన్నారు. "ఇప్పుడు సైన్యాలు ఒకదానికొకటి ముందు వరుసలో ఉన్నాయి. అయితే, ఈ సమయంలో, దైవిక శక్తి యొక్క విచిత్రమైన దృశ్యం వ్యక్తమైంది. ఖురైష్‌ల దృష్టిలో ముస్లిం సైన్యం దాని వాస్తవ సంఖ్య రెట్టింపు కంటే ఎక్కువగా కనిపించేలా రెండు సైన్యాలు నిలబడి ఉన్నాయి. దీంతో అవిశ్వాసులు విస్మయం చెందారు.

మరోవైపు, ఖురైష్ సైన్యం ముస్లింల దృష్టిలో వారి వాస్తవ సంఖ్య కంటే తక్కువగా కనిపించింది. దీంతో ముస్లింలు ఎంతో ఆత్మవిశ్వాసంతో పటిష్ట పడ్డారు. ఖురైష్‌లు ముస్లిం సైన్యం యొక్క సరైన సంఖ్య గుర్తించడానికి ప్రయత్నించారు, తద్వారా వారి ఆందోళనకరమైన మనస్సులను ఓదార్చవచ్చునని భావించారు. (భయపడిన వారిని ఓదార్చడానికి). ఈ కార్యక్రమం కోసం, ఖురైష్ యొక్క ముఖ్యులు 'ఉమైర్ బిన్ వాహబ్‌ను ముస్లిం సైన్యం చుట్టూ తన గుర్రాన్ని స్వారీ చేయడానికి పంపారు, తద్వారా దాని వాస్తవ సంఖ్యను సేకరించడానికి మరియు ఆ సైన్యానికి ఏదైనా రహస్య బలగాలు మద్దతు ఇస్తాయో లేదో తెలుస్తుందని భావించారు. అందుకే, 'ఉమైర్ తన గుర్రంపై ఎక్కి ముస్లింలను చుట్టుతిరిగి వచ్చాడు. కానీ అతను ఈ ముస్లింల ముఖాల్లో మృత్యువును ఎదుర్కొనే భయం, సంకల్పం మరియు నిర్భయతను చూశాడు, అతను చాలా విస్మయంతో తిరిగి వచ్చి ఖురైష్‌లను ఉద్దేశించి ఇలా అన్నాడు: ""ఎక్కడ కూడ ముస్లింకు రహస్య బలగాలు కనిపించలేదు. కానీ ఓ ఖురైష్‌ల నాయకులారా! ముస్లిం సైన్యంలో, ఈ ఒంటెల జీనులపై ప్రయాణించే వారు పురుషులు కాదు, మరణం వారిపై కూర్చొని ఉన్నట్లుగా నేను చూశాను. యాస్రబ్ ఒంటెల వెనుక భాగంలో విధ్వంసం అమర్చబడింది."ఖురైష్‌లు ఈ వార్త విన్నప్పుడు, వారి సైన్యంలో ఆందోళన అలలు అలముకున్నాయి. వారికి పూచికత్తుగా వచ్చిన సురాఖా చాలా విస్మయానికి గురయ్యాడు, అతను ఈ విషయాలను వినగానే భయంతో పారిపోయాడు. ప్రజలు అతనిని అడ్డుకోవడానికి ప్రయత్నించినప్పుడు, అతను ఇలా అన్నాడు: 'మీరు చూడలేనిది నేను చూస్తున్నాను.'

"హకీమ్ బిన్ హిజామ్ ఉమైర్ అభిప్రాయాన్ని విన్నప్పుడు, భయంతో ఉత్బాహ్ బిన్ రబియా వద్దకు వచ్చి ఇలా అన్నాడు:"ఓ ఉత్బా, మొహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి మీరు కోరుతున్నది 'అమర్ మరియు హద్రమీల ప్రతీకారమే కదా. ఎందుకంటే అతను మీ మిత్ర పక్షం. మీరు అతని వారసులకు పరిహారం చెల్లించి, ఖురైష్‌లతో కలిసి తిరిగి వెళ్ళలేరా? దీని వలన మీకు ఎప్పటికీ మంచి పేరు వస్తుంది. ""ఉత్బా, భయపడ్డాడు, అంతకన్నా మంచిది ఏమీయు అడగలేదు అందుకే అతను వెంటనే ఇలా అన్నాడు: "అయితే! నేను అంగీకరిస్తాను. మరియు ఆ తరువాత ఓ హకీమ్! ఈ ముస్లింలు మరియు మనము బంధువులం. ఒక సోదరుడు తన సోదరుడిపై, తండ్రి తన కొడుకుపై ఖడ్గం ఎత్తడం సరైనదేనా? అబుల్-హకమ్ (అనగా, అబూ జహల్) వద్దకు వెళ్లి, అతనికి ఈ ఆలోచనను అందించండి. తర్వాత, 'ఉత్బా తన ఒంటెపై ఎక్కి, తన ఇష్టానుసారం ప్రజలను ఒప్పించడం ప్రారంభించాడు:"బంధువులతో పోట్లాడుకోవడం కరెక్ట్ కాదు. మనం వెనక్కి తిరిగి వెళ్ళిపోదాం, ముహమ్మద్‌ను అతని ఇష్టానికి వదిలి వెద్దాం. ఇతర అరేబియా తెగలతో పోరాడనీయ్యండి. ఏమి జరుగుతుందో చూద్దాం, మరియు ఈ ముస్లింలతో పోరాడటం అంత తేలికైన పని కాదు, ఎందుకంటే మీరు నన్ను పిరికివాడిని అని పిలిచినా, నేను కానప్పటికీ ... నేను మరణాన్ని కొనడానికి ఆసక్తిగా ఉన్న ప్రజలను చూస్తున్నాను.

"ఆం హజ్రత్ం సల్లల్లాహు అలైహివ సల్లం దూరం నుండి ఉత్బాను గమనించినప్పుడు, 'ఖురైషుల సైన్యంలో ఎవరైనా ఉన్నట్లయితే, అది ఖచ్చితంగా ఆ ఎర్ర ఒంటెను నడిపేవాడే ఉన్నట్లు ఉన్నాడు. . ఈ వ్యక్తులు అతని సలహాను వింటే, అది వారికి మేలు చేస్తుంది అని అన్నారు. అయితే, హకీమ్ బిన్ హిజామ్ అబూ జహల్‌ను సంప్రదించి, అతనికి ఈ ప్రతిపాదనను అందించినప్పుడు, ఆ ఫిర్ఔన్ అటువంటి విషయంను ఎప్పుడు అంగీకరించగలడు?. అతను వెంటనే బదులిచ్చాడు, "సరే, ఇప్పుడు ఉత్బా తన బంధువులను చూడటం ప్రారంభించాడు!" అప్పుడు అతను 'అమర్ మరియు హాజ్రమి ' సోదరుడు అమర్ , హాజ్రమీని పిలిచి, 'మీ మిత్రుడు 'ఉత్బా చెప్పేది మీరు విన్నారా? ప్రత్యేకించి, మీ సోదరుడి ప్రతీకారం తీర్చుకునే అవకాశం మన చేతిలో ఉన్నప్పుడు. అమీర్ కళ్ళు కోపంతో ఎర్రగా మారాయి. అప్పుడు అతడు అరబ్ ఆచారం ప్రకారం, తన బట్టలు చించి నగ్నంగా ఉండి, అరవడం ప్రారంభించాడు: వా అమ్‌రాహు వా అమ్‌రాహూ ఎంత విచారకరం! నా సోదరుడి ప్రతీకారం తీర్చుకోవడం లేదు! అయ్యో పాపం! నా సోదరుడి ప్రతీకారం తీర్చుకోవడం లేదు. "ఈ ఎడారి కేకలు, ఖురైష్‌ల హృదయాలలో శత్రుత్వపు అగ్నిని రగిల్చాయి మరియు యుద్ధం యొక్క కొలిమి పూర్తి శక్తితో మండడం ప్రారంభించింది." (సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) సాహెబ్జాదహ్ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పుట 358-360).

దీని తరువాత, పూర్తి స్థాయి యుద్ధం జరిగింది. దేవుడు ఇష్టపడితే, మిగిలిన విషయాలను తదుపరి ప్రసంగంలో పేర్కొనబడతాయి.

# జుమా ప్రసంగము

యుద్ధ మైదానంలో రెండు సైన్యాలు ఒకదానితో మరొకటి తలపడినప్పుడు, మరో మాటలో చెప్పాలంటే, పూర్తి స్థాయి యుద్ధం ప్రారంభం కాబోతున్నప్పుడు, అబూ జహల్ ఇలా ప్రార్థించాడు, "ఓ దేవుడా!, ఈ రోజు, మా మధ్య బంధుత్వాలను విచ్ఛిన్నం చేసి, మేము ఇంత వరకు ఎన్నడు వినని విషయాలను గూర్చి గురించి మాట్లాడే వారిని నాశనం చేయ్యుము.

హజ్రత్ ముఆజ్ రజి ఇలా పేర్కొన్నారు, "ఎవరూ కూడ అబూ అల్-హకమ్‌ను చేరుకోలేరని ప్రజలు చెప్పుకొనుచుండగా నేను విన్నాను, కాబట్టి నేను అతనిపై ఖచ్చితంగా దాడి చేయాలని నిర్ణయించుకున్నాను, అందుకే నేను అతని వైపుకు దూసుకెళ్లాను మరియు నా ఖడ్గంతో ఒక్క దెబ్బతో , నేను అతని కాలును మోకాలి నుండి క్రిందికి నరికి వేశాను.

హజ్రత్ అబ్దుల్లా బిన్ మసూద్ రజి అబూ జహల్‌ను పూర్తిగా చంపిన తరువాత వారురజి ప్రవక్త సన్నిధికి వచ్చి అబూ జహల్ మరణం గురించి ప్రవక్త (స)కు తెలియజేశారు.

ముస్లిం ప్రపంచం కోసం ప్రత్యేకముగా మరియు ప్రపంచం కోసం సాధారణంగా ప్రార్థించండి, సర్వశక్తిమంతుడైన అల్లా ప్రతి ఒక్కరినీ అన్యాయాల నుండి రక్షించాలని, ప్రపంచంలో శాంతి మరియు సామరస్యాన్ని నెలకొల్పాలని మరియు ఒకరి హక్కులను మరొకరు నెరవేర్చడం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి ప్రతి ఒక్కరూ దుఆలు చేయగలరు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 07 జులై 2023 ( 07 వఫా 1402)మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ లో ప్రసంగించిన జుమా ప్రసంగం.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

గత జుమా ప్రసంగంలో, మక్కా అవిశ్వాసులను ముస్లింలు భయపెట్టిన సంఘటనను ప్రస్తావిస్తూ, అబూ జహల్ మరియు ఉత్బాల మధ్య యుద్ధానికి సంబంధించి విభేదాలు తలెత్తాయని పేర్కొనబడింది. అబూ జహల్ యొక్క అవహేళనలను విన్న ఉత్బా తాను యుద్ధంలో పాల్గొంటానని ప్రకటించాడు మరియు అందువల్ల యుద్ధం ప్రారంభమైంది.

దీనికి సంబంధించిన వివరాలలో, 'ఉత్బా బిన్ రబియా తన సోదరుడు షైబా బిన్ రబియా మరియు అతని కుమారుడు వలీద్ బిన్ ఉత్బాల మధ్య నడుస్తూ ముందుకు వచ్చి కుస్తి యుద్ధానికి ఆహ్వానించాడు.

(ఇబ్న్ హిషామ్, అల్-సిరాహ్ అల్-నబవియ్యా, పేజి 246, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బీరూట్, 2001)

హజ్రత్ అలీ రజి ఇలా ఉల్లేఖించారు. 'ఉత్బా బిన్ రబియా ముందుకు వచ్చాడు, అతని కొడుకు మరియు సోదరుడు అతనిని అనుసరించి వచ్చారు. ఆపై తనతో ఎవరు పోరాడతారు? కుస్తి యుద్ధానికి ఎవరు వస్తారు? అని అడిగాడు. అన్సార్ల నుండి కొంతమంది యువకులు మదీనాకు చెందిన ముస్లింలు అతని పిలుపుకు స్పందిస్తూ ముందుకు వచ్చారు. కాని ఉత్బా అన్సార్లను మీరు ఎవరు? అని అడిగాడు. అందుకు వారు తామెవరో చెప్పారు. ఉత్బా వారితో ఇలా అన్నాడు. "మాకు మీకు ఎలాంటి శత్రుత్వం లేదు. మేము మా చిన్నాన్న కొడుకులతో మాత్రమే పోరాడాలని చూస్తున్నాము. మేము ఖురైషులతో, మక్కా ప్రజలతో మాత్రమే పోరాడాలనుకున్నాము అంతేగాని అన్సార్లతో కాదు! ఆ తరువాత మరల ఉత్బా బిగ్గరగా ఇలా అరిచాడు: 'ఓ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ! మాతో పోరాడటానికి మీ బంధువులలో నుండి మాకు సమానమైన వారిని పంపండి! అందుకు దైవ ప్రవక్త (స) ఇలా అన్నారు: "ఓ హంజా, ముందుకు అడుగు వేయుము! ఓ అలీ! ఓ 'ఉబైదా బిన్ హరిత్, ముందుకు వెళ్లు!" హజ్రత్ హంజ మహా ప్రవక్త (స) యొక్క పిన్నాన మరియు హజ్రత్ అలీ మరియు హజ్రత్ ఉబైదా హుజూర్ (స) తండ్రి తరపు బంధువులు. హజ్రత్ అలీ రజి ఇలా అన్నారు: "హంజా రజి ఉత్బా వైపు నడిచాడు, నేను షైబా వైపుకు వెళ్లాను. హజ్రత్ ఉబైదా రజి వలీద్ వైపు వెళ్ళారు. మేము ఇద్దరు మా ప్రత్యర్థులను గామపరిచాము. కాని హజ్రత్ ఉబైదహ్ మరియు వలీద్ ఒకరినొకరు తీవ్రంగా పోరాడారు, మరియు వారిద్దరూ ఒకరినొకరు గాయపర్చుకున్నారు. మరియు బలహీనపడ్డారు. కావున మేము కూడ వలీద్ వైపు తిరిగాము. మేము అతనిని చంపి, హజ్రత్ ఉబైదాను ఎత్తుకొని తిరిగి తీసుకువచ్చాము."

(సునన్ అబు దావూద్, కితాబ్ అల్-జిహాద్, బాద్ ఫి అల్-మబరాజా, హదీత్ 2665)( అల్-లు'లు అల్-మక్నూన్, సిరత్ ఎన్‌సైక్లోపీడియా, సంపుటి. 2, పేజి. 48, మక్తబా దార్ అల్-ఇస్లాం, రియాద్, 1433 హి.)

వారు ఇరువురు అనగా హజ్రత్ హంజా రజి మరియు హజ్రత్ అలీ రజి అప్పటికే తమ ప్రత్యర్థులను చంపారు. హజ్రత్ హంజా రజి మరియు హజ్రత్ అలీ రజి తమ సహచరుడు హజ్రత్ ఉబైదా రజిను తిరిగి తమ సైన్యంలోకి తీసుకువచ్చినప్పుడు, అతని పాదం అప్పటికే తెగిపోయింది. హజ్రత్ ఉబైదహ్ రజిను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ముందుకు వచ్చినప్పుడు ఇలా అన్నారు: "ఓ అల్లాహ్ ప్రవక్తా! నేను అమరవీరుడను కాదా?" అందుకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సమాధానమిచ్చారు: "మీరు ఖచ్చితంగా అమరవీరులు!"

(తారిఖ్ అట్-తబరి, సంపుటి 2, పేజి. 32, దార్ అల్-కుతుబ్ అల్-'ఇల్మియా, బెహరూత్ 2012)

హజ్రత్ ఉబైదా రజి మహా ప్రవక్త (స) యొక్క తండ్రి బంధువు, ఆ గాయాల నుండి కోలుకోలేక పోయారు. కావున బదర్ నుండి తిరుగు ప్రయాణంలో కన్నుమూశారు.

(సీరత్ ఖాతమున్ నబియ్యీన్ (స)హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం. ఏ రజి. పేజి 360)

హజ్రత్ ఉబైదహ్ బిన్ హారిస్ రజి గురించి ఒక కథనములో ఈ విధముగా గలదు. వారి పాదం ఖడ్గపు దాడికి తెగిపోయినప్పుడు, వారి సహచరులు వారిని వెనక్కి తీసుకవచ్చారు. వారి రజిని దైవ ప్రవక్త (స) వద్దకు తీసుకు వచ్చినప్పుడు, వారిని హుజూర్ (స) పక్కనే ఉంచారు. మహా ప్రవక్త (స) హజ్రత్ ఉబైదా క్రింద తమ శుభప్రదమైన పాదాన్ని ఉంచారు అనగా ఉబైదహ్ తల లేదా చెంపల క్రింద హుజూర్ (స) తమ శుభప్రదమైన పాదాన్ని ఉంచారు. అబూ ఉబైదహ్ రజి ఎంతో ప్రేమాభిమానాలను ప్రదర్శిస్తూ మహా ప్రవక్త (స) వైపు చూస్తూ ఇలా అన్నారు: "ఓ అల్లాహ్ ప్రవక్తా (స) ! అబూ తాలిబ్ ఈరోజు జీవించి ఉంటే, అతని మాటలకు నేను చాలా అర్హుడని అతనికి తెలిసి ఉండేది." దీనిని అనుసరించి, అతను అబూ తాలిబ్ యొక్క ద్విపదలను పఠించాడు, దాని అనువాదం క్రింది విధంగా ఉంది: "అల్లాహ్ గృహపు ప్రమాణం ! ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటరిగా మిగిలిపోతారని మీరు అబద్ధం చెప్పారు. ఇప్పటి వరకు, మేము హుజూర్ (స)ను కాపాడడం కోసం మా ఈటెలను గాని లేదా బాణాలను గాని ప్రయోగించలేదు. హుజూర్ (స)ను మీకు అప్పగిస్తాం అని అబద్ధం పలికారు . మా శవాలు కుప్పలు కుప్పలుగా పడనంత వరకు, మా స్వంత కొడుకులు మరియు కుమార్తెలను మేము ఈ బాధ్యతను వీడనంత వరకు అది సాధ్యం కాదు. ఆ ద్విపదలను వినిన తరువాత మహా ప్రవక్త (స) ఇలా అన్నారు: "మీరు అమరవీరులు అని అనడనడానికి నేను సాక్ష్యమిస్తున్నాను. !" (సుబుల్ అల్-హుదా వా అల్-రషద్, సంపుటి 4, పేజీలు. 35-36, దార్ అల్-కుతుబ్ అల్-'ఇల్మియా, బెహరూత్ 1993) ఉసదుల్-ఘబా, సంపుటి 3, పేజి. 548, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బెహరూత్).

ఈ సందర్భంగా అబూ జహల్ ఒక ప్రత్యేక దుఆ చేశాడు.

ఆ ప్రస్తావన ఇలా గలదు. యుద్ధ మైదానంలో రెండు సైన్యాలు ఒకదానితో మరొకటి తలపడినప్పుడు, మరో మాటలో చెప్పాలంటే, పూర్తి స్థాయి యుద్ధం

ప్రారంభం కాబోతున్నప్పుడు, అబూ జహల్ ఇలా ప్రార్ధించాడు, "ఓ దేవుడా!, ఈ రోజు, మా మధ్య బంధుత్వాలను విచ్ఛిన్నం చేసి, మేము ఇంత వరకు ఎన్నడు వినని విషయాలను గూర్చి గురించి మాట్లాడే వారిని నాశనం చేయ్యుము." (సిరత్ ఇబ్న్ హిషామ్, పేజి 428, దార్ అల్-కుతుబ్ అల్-'ఇల్మియా, బెహ్రూత్, 2001)

ఈ విషయాన్ని గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా లిఖించారు. "బదర్ యుద్ధంలో, అమత్ బిన్ హిషామ్ అనే వ్యక్తి - తరువాత అబూ జహల్ అని పిలువబడ్డాడు మరియు ఖురైష్లకు అధిపతి మరియు నాయకుడిగా కొనసాగాడు. అతడు ఈ క్రింది మాటలలో దుఆచేశాడు: అల్లాహుమ్మ మన్ కాన మిన్నా అఫ్సద ఫిల్ ఖౌమి వ అఖ్తఅ లిర్రహమి ఫఅహిన్హుల్ యౌమ అనగా ఓ అల్లాహ్!, మా ఇరువురిలో నుండి ( ఈ పదాలకు అర్థం అబూ జహల్ మరియు ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంగా తీసుకోవడం జరిగింది) ఎవరైతే నీ దృష్టిలో దుష్టుడో, జాతిని భ్రష్టు పట్టించాడో పరస్పర సంబంధాలను తెంచివేసి, సమాజ హక్కులను కాలరాస్తు నీ దయానుగ్రహాలకు దూరం అవుతున్నాడో అతనిని నీవు ఈ రోజు నాశనం చేయ్యుము. అబూ జహల్ యొక్క ఈ మాటల ద్వారా అర్థం చేసుకున్నది ఏమిటంటే, నవూజు బిల్లాహ్ దైవ ప్రవక్త (స) అల్లర్లు సృష్టించేవారని, ప్రజల మధ్య ఉద్రిక్తతలను సృష్టిస్తున్నారని, మరియు ఖురైషుల సమాజంలో అన్యాయంగా విభేదాలు సృష్టిస్తున్నారని మరియు వారు (స) అన్నింటిని ఉల్లంఘించారని. ప్రజల హక్కులు మరియు బంధుత్వ సంబంధాలను తెంచుకునే సాధనంగా మారారు అని, దైవ ప్రవక్త (స) జీవితం అపవిత్రమైనదని, అబూ జహల్ ఖచ్చితంగా చెప్పినట్లు తెలుస్తోంది. అందుకే అతడు మనస్ఫూర్తిగా దుఆలు చేసాడు, అయినప్పటికీ అతడు జీవించలేకపోయాడు, బహుశా ఈ దుఆ చేసిన ఒక గంట లోపే దేవుని ఆగ్రహానికి గురైనందున ఆ స్థలంలోనే అతని తల నరికివేయబడింది. మరోవైపు, ఎవరిపైనతే అపవిత్రమైన జీవితమని అపవాదు చేయడం జరిగిందో వారే ఆ యుద్ధభూమి నుండి విజయ సంకేతంతో తిరిగి వెళ్ళారు. .

(చష్మా-ఎ-మరిఫత్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పేజీలు. 174-175)

యుద్ధపు దృశ్యాలను గూర్చి ఒక చోట ఈ క్రింది విధంగా వివరించబడ్డాయి: 'యుద్ధరంగంలో రక్తపాతం ఎరులై పారుతుంది. ముసల్మానుల ముందు వారి కంటే అధిక సంఖ్యలో సైన్యం ఉన్నది అనగా మూడు రెట్లు అధికముగా ఉన్నది. ఆ సైన్యం ఇస్లాం మత ఆనవాళ్ళను చెరిపివేయాలని నిశ్చయించుకున్న తరువాత అన్ని రకాల సైనిక సామగ్రితో అలంకరించబడి యుద్ధ రంగంలోకి ప్రవేశించారు. పేద ముస్లింలు తక్కువ సంఖ్యలో ఉన్నారు, తక్కువ ఏర్పాట్లు, మరియు పేదరికం మరియు బహిష్కరణల వలన తెలియని బాధలో ఉన్నారు. బాహ్య సాధనాల దృష్ట్యా చూసిన కూడ వారు మక్కా ప్రజల ముందు కొన్ని నిమిషాల వేటగానే పరిగణించబడుతారు. అయినప్పటికీ, దైవికం మరియు మహా ప్రవక్త (స) పట్ల ఉన్న వారిని ఐక్యం చేసింది. ఈ సజీవ విశ్వాసం కంటే గొప్ప శక్తి ఈ భూమిపై మరొకటి లేదు. అది వారిలో ఒక అతీంద్రియ శక్తిని నింపింది. ఆ సమయంలో, యుద్ధ రంగంలో, వారు విశ్వాసానికి సేవ చేయడంలో అసమానమైన ఉదాహరణను ప్రదర్శించారు. ప్రతి ఒక్కరు మరొకరి కంటే ముందుండం కోసం, భగవంతుని కొరకు తన జీవితాన్ని అర్పించడానికి చంచలమైనట్లు కనిపించసాగారు. హజ్రత్ హంజా రజి, హజ్రత్ అలీ రజి, హజ్రత్ జుబైర్ రజిలు శత్రువు సైన్యపు వరుసలను చీల్చి చెండాడారు.

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పుట 362)

ముసల్మానులలో మొదట అమరుడైన వారిని గూర్చి ఈ విధముగా లిఖించబడింది. హజ్రత్ ఉమర్ రజి గారి విముక్త బానిస అయిన హజ్రత్ మిమ్జఅ రజి ఒక బాణానికి గురిచేయబడ్డారు. అలా వారు రజి అమరుడైనారు. కావున వీరే ముసల్మానులలో మొదట వీరమరణం పొందినవారు. వీరి తరువాత బనూ అద్దిబిన్ నజ్జార్ తెగకు చెందిన మరొకరు హజ్రత్ హారిస బిన్ సురాఖ రజి గారు వీరమరణం పొందారు. వారు రజి నీటి పంపులో నీరు త్రాగుచున్నారు. వారిపై బాణం వేశారు. ఆ బాణం వారి మెడపై గ్రుచ్చుకోవడం వలన వారు రజి అక్కడికక్కడే మృతి చెంది వీరమరణాన్ని పొందారు.

(సిరత్ ఇబ్న్ హిషామ్, పేజి 428, దార్ అల్-కుతుబ్ అల్-'ఇల్మియా, బెహ్రూత్ 2001)

హజ్రత్ అనస్ రజియల్లాహ్ తాలా అన్హు ఇలా ఉల్లేఖించారు. హారిస రజియల్లాహ్ అన్హు బిన్ సురాఖ బిన్ హారిస్ బదర్ యుద్ధంలో వీరమరణాన్ని పొందారు. ఆ సమయంలో వారు రజి యుక్త వయస్సులోనే ఉన్నారు. వారి రజి తల్లి రుబిఅ బిన్త్ నజర్ హజ్రత్ అనస్ రజి గారి మేనత్త. కావున వారు దైవ ప్రవక్త (స) సన్నిధికి చేరుకొని ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ (స) నా దృష్టిలో హారిస్ పట్ల నాకున్న గౌరవం మీకు బాగా తెలుసు. అతను స్వర్గంలో ఉంటే, నేను ఓపికగా ఉంటాను మరియు ప్రతిఫలం కోసం ఆశిస్తాను, కానీ ఇది కాకుండా ఏదైనా ఉంటే, నేను ఏమి చేస్తానో మీరు చూస్తారు. అందుకు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సమాధానమిచ్చారు: "అయ్యో! నీకు పిచ్చి పట్టిందా? ఒకే ఒక్క స్వర్గం ఉందా?" ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ఇలా అన్నారు: "చాలా స్వర్గధామములు ఉన్నాయి మరియు మీ కుమారుడు జన్నతుల్ ఫిర్దౌస్లో ఉన్నాడు."

(సహీహ్ అల్-బుఖారీ, కితాబ్ అల్-మఘజై, బాద్ ఫజల్ మాన్ సాహిదా బదర్, హదీస్ 3982) ( తబకత్ అల్-కుబ్రా, సంపుటి 3, పేజి. 387, దార్ అల్-కుతుబ్ అల్-'ఇల్మియా, బెహ్రూత్ 1990)

జిహాద్ పట్ల సహచరులు ప్రదర్శించిన ఉత్సాహం మరియు సంకల్పాన్ని గూర్చి ఇలా పొందుపరిచారు. ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. "ఈ రోజు ఎవరైతే సహనంతో పోరాడి, దానిని ప్రతిఫలంగా భావించి, పారిపోకుండా ఉంటారో , దేవుడు వారిని స్వర్గంలోకి ప్రవేశపెడతాడు." ఇది విని బనూ సలామాకు చెందిన ఉమైర్ బిన్ హుమామ్, ఆ సమయంలో వారి చేతిలో ఖర్జూరం ఉంది. దానిని వారు తింటున్నారు. అది విని, "ఇది ఎంత అద్భుతం! నాకు మరియు స్వర్గానికి మధ్య ఇంత తక్కువ దూరమే ఉన్నదా? అని ఆలోచిస్తూ వారు తన ఖడ్గాన్ని చేతపట్టుకొని వీరమరణం పొందేవరకు పోరాడారు.

అఫ్రా' కుమారుడు ఔఫ్ బిన్ హరిస రజి, ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఇలా అడిగారు , "ఓ అల్లాహ్ ప్రవక్తా! సర్వశక్తిమంతుడైన అల్లాహ్ను తన దాసుని ఏ చర్య సంతోషపరుస్తుంది?" అందుకు హుజూర్ (స) "కవచం ధరించకుండా శత్రువును చంపడానికి బయలు దేరడం" అని జవాబిచ్చారు. ఆ సమాధానం వినగానే వారు రజి తన కవచాన్ని తీసివేసి, ప్రక్కకు విసిరివేసాడు ఆపై చాలా మంది అవిశ్వాసులను చంపిన తరువాత, వారు రజి వీరమరణం పొందారు.

(సిరత్ ఇబ్న్ హిషామ్, పేజి 428, దార్ అల్-కుతుబ్ అల్-'ఇల్మియా, బెహ్రూత్ 2001)

అబూ జహల్ హత్యకు సంబంధించి సహీ-బుఖారీ యొక్క కథనంలో, ఈ విధముగా గలదు. హజ్రత్ అబ్దుర్ రహ్మాన్ బిన్ ఔఫ్ ఇలా పేర్కొన్నాడు, "నేను బదర్ యుద్దానికై వరుసలలో నిలబడి ఉన్నాను. నేను నా చుట్టూ చూసినప్పుడు, నా కుడి మరియు ఎడమ వైపున ఇద్దరు యువకులను చూశాను, వారు అక్కడ ఉండడం వలన వారి ఉనికి నాకు భద్రతా భావాన్ని కలిగించలేదు. నేనే అనుకున్నాను, 'వీరు యువకులా లేక అబ్బాయిలా, నన్ను ఎలా కాపాడతారు?' నాకు సురక్షితంగా అనిపించలేదు. అకస్మాత్తుగా, వారిలో ఒకరు నిశ్శబ్దంగా మరొకరొకి వినిపించకుండా నన్ను ఇలా అడిగారు. 'చిన్నాన్న! అబూ జహల్ ఎక్కడ ఉన్నాడో నాకు చూపించు' అందుకు నేను ఇలా సమాధానం ఇచ్చాను, 'ఓనా కుమారులారా! , మీకు అబూ జహల్తో ఏం పని ఉన్నది? అప్పుడు ఆ యువకుడుఇలా జవాబిచ్చాడు, అతడు నాకు కనిపించినచో నేను అతనిని చంపుతాను లేదా అతనితో పోరాడి చనిపోతాను. అని నేను అల్లాతో ప్రమాణం చేసాను.' అంతలోనే అవతలి బాలుడు కూడ నిశ్శబ్దంగా మరొకరొకి వినబడకుండా అదే విషయం నన్ను అడిగాడు. హజ్రత్ అబ్దుర్ రహ్మాన్ రజి ఇలా అన్నారు, "వారి స్థానంలో ఇతర వీరులు ఉన్నట్లైయితే నాకు ఇంకా ఆనందం కల్గియుండేది. ఆ నవ యువకుల ఉత్సాహంను చూసిన కూడ వారికి సంతృప్తి కలుగలేదు. అందుకే బలవంతులైన ఇద్దరు వీరులు తన కుడి ఎడమలకు ఉన్నచో బాగుండును అని వారు భావించసాగారు. మరల ఇలా తెలిపారు. "నేను అబూ జహల్ వైపు సైగ చేసి చూపిస్తూ అతడే అని ఇద్దరికీ చెప్పాను. అది విన్న వెంటనే, ఇద్దరూ అతనిపై గద్దలాగా దూకి అతన్ని చంపారు. ఈ ఇద్దరు అఫ్రా కుమారులు. ఒకరు ముహాజ్ కాగా, మరొకరు మవూజ్లు.

(సాహిహ్ అల్-బుఖారీ, కితాబ్ అల్-మఘాజీ, హదీత్ 3988)( ఉమ్దా అల్-ఖారీ, సంపుటి 17 అపేజి. 132, దార్ అల్-కుతుబ్ అల్-'ఇల్మియా, బెహ్రూత్ 2001)

హజ్రత్ ముఆజ్ రజి ఇలా పేర్కొన్నారు, "ఎవరూ కూడ అబూ అల్-

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్

SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు
కోరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

హకమ్‌ను చేరుకోలేరని ప్రజలు చెప్పుకొనుచుండగా నేను విన్నాను, కాబట్టి నేను అతనిపై ఖచ్చితంగా దాడి చేయాలని నిర్ణయించుకున్నాను, అందుకే నేను అతని వైపుకు దూసుకెళ్లాను మరియు నా ఖడ్గంతో ఒక్క దెబ్బతో , నేను అతని కాలును మోకాలి నుండి క్రిందికి నరికి వేశాను. అంతలోనే అతని కుమారుడైన ఇక్రిమా, నాపై దాడి చేసి, నా చేతిని దాని చర్మంతో మాత్రమే వేలాడదీసేలా నరికి వేశాడు. అయినా కూడ నేను ఆ రోజంతా, అలాగే పోరాడాను. చివరికి నాకు నొప్పి మించి పోయినప్పుడు, నా కాలును నా చేతిపై ఉంచి, దానిని లాగి వేరుచేశాను. (తారిఖ్ అట్-తబరి, సంపుటి 2, పేజి. 32, దార్ అల్-కుతుబ్ అల్-'ఇల్మియా, బెహ్రూత్ 2012).

యుద్ధం ముగిసిన తరువాత, మహా ప్రవక్త (స) హతుల మధ్య నిలబడి అబూ జహల్ కోసం వెతకడం ప్రారంభించారు. హుజూర్ (స)) అతడు కనిపించక పోవడంతో హుజూర్ (స) ఇలా ప్రార్థించారు: అల్లాహుమ్మ లా తుఉజజ్నీ ఫిర్‌ఔన హాజిహిల్‌ఉమ్మతి అనగా ఓ అల్లా, ఈ జాతికి చెందిన ఫిర్‌ఔన్‌కు భిన్నముగా నన్ను బలహీనుడిని చేయకుము. పొరపాటున కూడ తప్పించుక పోకూడదు. ఆ తరువాత ప్రజలు అతని కోసం వెతకడం ప్రారంభించారు మరియు హజ్రత్ అబ్దుల్లా బిన్ మసూద్ రజి చివరికి అతనిని కనుగొన్నారు.

(అల్-సిరాహ్ అల్-హలబియ్యా, బాబ్ జికర్ మఘజియా, సంపుటి 2, పేజి. 236, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బెహ్రూత్, 2002)

మరొక కథనం ప్రకారం, మహా ప్రవక్త (స) ఈ క్రింది విధంగా ప్రార్థించారు: "ఓ అల్లా! నీ పట్టు నుండి తప్పించుకోవడానికి అతనికి అవకాశాన్ని కల్పించవద్దు.

(తారిఖ్ అట్-తబారి,సంపుటి 2, పేజి. 36, దార్ అల్-కుతుబ్ అల్-'ఇల్మియా, బెహ్రూత్ 2012)

అబూ జహల్ మృతదేహాన్ని వెదకమని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలను ఆదేశించినప్పుడు, అబ్దుల్లాహ్ బిన్ మసూద్ రజి చంపబడిన వారిలో వెతుకుతు అతని వరకు చేరుకున్నారు. ఈ క్రమంలోనే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "మీరు అతన్ని గుర్తించలేకపోతే, మీరు అతని మోకాలిపై ఉన్న గాయం గుర్తు ద్వారా అతన్ని గుర్తించవచ్చు. ఎందుకనగా ఒకసారి, అబ్దుల్లా బిన్ జుదాన్ ఆతిథ్యం ఇచ్చిన సందర్భంలో నేను అబూ జహల్‌ను బలంగా నెట్టివేయడంతో అతడు మోకాళ్లపై పడిపోయాడు. కావున మోకాలికి గాయమైంది. అలా ఆ గాయం గుర్తు ఇప్పటికీ అతని మోకాలిపై ఉంది అని కూడ అన్నారు. ఇబ్నే మసూద్ రజి ఇలా పేర్కొన్నారు, "నేను అతనిని ఆ గుర్తు ద్వారా గుర్తించగలిగాను మరియు ఆ సమయంలో అతను తన తుది శ్వాసను తీసుకుంటున్నాడు. అతను మక్కాలో నన్ను చాలా హింసించినందున నేను అతని మెడపై నా పాదాన్ని ఉంచాను. అప్పుడు నేను, 'ఓ దేవుని శత్రువా! దేవుడు నిన్ను ఎలా అవమానించాడో చూశావా?' అని ప్రశ్నించాను.

అందుకు అతడు 'ఇందులో అవమానం ఏమి ఉన్నది? ఒక వ్యక్తిని మీరు చంపగలిగితే అందుకు ఏమి చేయాలి?. అంతకుమించి ఏమీ లేదు?. అని అన్నాడు. అంతేగాకా మీరు ఎప్పుడైనా నా కంటే ఉన్నతమైన స్థాయి గల వ్యక్తిని చంపారా? సరే అవన్నీ వదిలి పెట్టుము. యుద్ధంలో ఎవరు గెలిచారో? ఇప్పుడు చెప్పు, అని మరల అడిగాడు. " హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ రజి ఇలా పేర్కొన్నారు, "అబూ జహల్ అతని చివరి క్షణాలలో, అదికూడ నేను అతని మెడపై నా కాలు పెట్టినపుడు నాతో ఇలా అన్నాడు, 'ఓ అల్పమైన గొర్రెల కాపరి, నువ్వు ఉండకూడని ప్రదేశంలో అడుగు పెట్టావు.' "అబ్దుల్లాహ్ బిన్ మసూద్ రజి ఇలా పేర్కొన్నాడు, "నేను అతని తలను కోసివేసి , దైవ ప్రవక్త సన్నిధికి తీసుకువచ్చి, హుజూర్ (స) పాదాల వద్ద ఉంచి, 'ఓ అల్లాహ్ ప్రవక్తా! ఇది దేవుని శత్రువైన అబూ జహల్ యొక్క తల.' అని తెలిపాను. దీనిపై ప్రవక్త దేవునికి కృతజ్ఞతలు తెలుపుతూ ఇలా అన్నారు: అల్లాహుల్లజి లా ఇలాహ ఘైరహు అనగా అల్లాహ్ తప్ప మరొక ఆరాధ్య దైవం లేదు. అతడు 'పవిత్రుడు, భాగస్వామి లేనివాడు.'ఇది ఇబ్న్ హిషామ్ నుండి ఒక కథనం.

(సిరత్ ఇబ్న్ హిషామ్, పేజి 433, దారు అల్-కుతుబ్ అల్-'ఇల్మియా,బెహరూత్ 2001)( షార్ అల్-జుర్కానీ, సంపుటి 2, పేజి. 297, దార్ అల్-కుతుబ్ అల్-'ఇల్మియాహ్, బెహ్రూత్) ( సిరత్ ఇబ్న్ హిషామ్ ( అనువదించబడింది), సంపుటి 1, పేజి 447, ఇదారా ఇస్లామియాత్)

మరొక కథనంలో ఈ విధముగా గలదు, హజ్రత్ అబ్దుల్లా బిన్ మసూద్ రజి అబూ జహల్‌ను పూర్తిగా చంపిన తరువాత వారురజి ప్రవక్త సన్నిధికి వచ్చి అబూ జహల్ మరణం గురించి ప్రవక్తకు తెలియజేశారు. అప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ రజితో కలిసి నడుస్తూ, "అల్లాహ్ ప్రమాణం! , ఆయన తప్ప ఆరాధనకు అర్హుడు ఎవరూ లేరు" అని అన్నారు. అందుకు నేను కూడా "అల్లాహ్ ప్రమాణం! అల్లాహ్ తప్ప మరొకరు ఆరాధనకు అర్హుడు లేడు" అని పలికాను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్త అబూ జహల్ మృతదేహం పక్కన నిలబడి ఇలా అన్నారు: "ఓ అల్లాహ్ శత్రువా! నిన్ను అవమానించిన అల్లాహ్ కు సర్వ స్తోత్రములు.

(ముస్నద్ ఇమామ్ అహ్మద్ బిన్ హన్బాల్, సంపుటి. 2, పేజి. 165, హదీస్ 4246, ఆలం అల్-కుతుబ్, బెహ్రూత్ 1998)

హజ్రత్ ఖతాదహ్ రజి ఇలా వివరిస్తున్నారు, రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు, "ప్రతి ఉమ్మత్‌కు ఒక ఫిర్ఔన్ ఉంటాడు మరియు నా ఉమ్మత్ యొక్క ఫిర్ఔన్ అబూ జహల్. సర్వశక్తిమంతుడైన అల్లా అతన్ని చాలా ఘోరంగా చంపేలా చేశాడు. అఫ్రా యొక్క ఇద్దరు కుమారులు మరియు దేవదూతలు అతనిని చంపివేశారు. మరియు అబ్దుల్లాహ్ బిన్ మసూద్ రజి అతనిని పూర్తిగా అంతం చేసారు." (సుబుల్ అల్-హుదా వా అల్-రషద్, వాల్యూం. 4, పేజి 52, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బెహ్రూత్ 1993.)

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. అబూ జహల్‌ను ఫిర్ఔన్‌తో పోల్చడం జరిగింది. కాని నా దృష్టిలో అతడు ఫిర్ఔన్ కన్న ఎక్కువ దుష్టుడు. ఫిర్ఔన్ చివరికి ఆమన్‌తు అన్నహూ లా ఇలాహా ఇల్లల్లజి ఆమనత్ బిహీ బనూ ఇస్రాయీల (యూనుస్ :91) అనగా నేను విశ్వసించుతున్నాను. బనీ ఇస్రాయీలీలు విశ్వసించిన దైవం తప్ప మరొక దైవం లేదు. అని పఠించాడు. కాని ఇతడు మాత్రం చివరి వరకు విశ్వసించలేదు. మక్కాలో తలపెట్టిన దుష్టత్వాలన్నింటికి మూలం ఇతడే. చాలా గర్విష్టి. స్వార్థపరుడు. గౌరవాన్ని కీర్తి ప్రతిష్టలను ఆశించేవాడు. "(మాల్ఫుజాట్ సంపుటి 4, పేజి 247 ఎడిషన్ 1984)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. " మొత్తానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ మూసా (అ) వలె తమ జాతికి చెందిన సత్పురుషులను రాబంధుల నుండి క్రూరమృగాల నుండి కాపాడినారు. మూసా (అ) వలె వారిని మక్కా నుండి మదీనాకు తీసుకవచ్చారు. ఈ సమాజపు ఫిర్ఔన్ అయినా అబూజహల్‌ను బదర్ యుద్ధంలో హతమార్చినారు. "

(తర్యాఖుల్ ఖులూబ్, రూహానీ ఖజాయిన్ సంపుటి 15, పుట 532)

హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇలా పేర్కొన్నాడు: "బదర్ మైదానానికి మక్కాకు చెందిన అవిశ్వాసులు చేరుకున్నప్పుడు, వారు ఖచ్చితంగా ముస్లింలను చంపుతారని భావించుకున్నారు. అంతేగాకా మనం పండుగ చేసుకుందాం, ఫుల్‌గా మద్యంను సేవించుదాం. ఇక ముసల్మానులను నాశనం చేసిన తరువాతే తిరిగి వెళ్ళుదాం అని అబూజహల్ అన్నాడు. కాని ఆ అబూ జహల్‌నే మదీనాకు చెందిన ఇద్దరు నవయువకులు హతమార్చినారు. (మక్కాకు చెందిన అవిశ్వాసులు మదీనా వారిని చాలా తక్కువ చేసి చూసేవారు. పైగా వారిని కాపలి దారులని పిలుచుకునేవారు) అనగా కేవలం ఆకు కూరలు పండించేవారు, వ్యవసాయం చేసేవారు, వారికి యుద్ధం గురించి ఏమి తెలుసు? అని భావించేవారు. అయినప్పటికీ, ఈ ఇద్దరు యువకులు అతనిని చంపారు. చివరికి అతని అంతిమ కోరిక కూడా నెరవేర్చుకోలేని అవమానాన్ని అతడు భరించాడు. (యుద్ధంలో ఏ నాయకుడైనా చనిపోతే మెడ కింది భాగంలో కొసి తలను వేరుచేయడం అరబ్బుల్లో ఆనవాయితీ.) అబ్దుల్లాహ్ బిన్ మసూద్ రజి అతడిని చూశారు. (ఆ సమయంలో అబూ జహల్ గాయపడి కదలకుండా పడి ఉన్నాడు) నీ పరిస్థితి ఏమిటి? అని అతనిని వారు రజి అడిగారు. అందుకు అబూ జహల్ మదీనాలోని ఇద్దరు రైతు పిల్లలచే చంపబడ్డాడు అనే వాస్తవం తప్ప మరేమీ బాధించడం లేదని సమాధానం ఇచ్చాడు. అప్పుడు అబ్దుల్లాహ్ రజి నీకేమైన చివరి కోరికలు ఏమైనా ఉన్నాయా? అని అడిగారు, దానికి అతడు తన తలని మెడ దిగువ నుండి వేరు చేయడమే తన చివరి కోరిక అని సమాధానం ఇచ్చాడు. అప్పుడు అబ్దుల్లాహ్ బిన్ మసూద్ రజి నీ కోరికను నెరవేర్చడానికి అవకాశాన్ని ఇవ్వను అని తెల్పి అతని మెడను అతని గడ్డం క్రింద నుండి కోసుకున్నాడు. కాని ఆదే అతని మరణ దినంగా మారిపోయింది. అతడు సేవించిన మద్యం కూడా సరిగ్గా జీర్ణం కాలేదు."

(ఖుత్బాత్-ఎ-మహమూద్, సంపుటి 1, పేజి. 11)

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
Rajahmundry
Kadiyapu lanka, E.G.dist.
Andhra Pradesh 533126.
#email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

ఆc హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విగ్రహారాధకులపై రాళ్ళు రువ్వడం గురించి సహీ -బుఖారీలోఇలా వ్రాయబడింది, ఆc హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి గుడారంలో దుఆలు చేస్తున్నప్పుడు హ॥జ్రత్ అబూబకర్ రజి హుజూర్ (స) చేతిని పట్టుకొని ఇలా అన్నారు. ఓ రసూలుల్లాహ్ ! ఇక చాలు. మీరు అల్లాహ్‌తో చాలా ఎక్కువ ఆవేదనతో దుఆ చేశారు. ఆ సమయంలో,ఆc హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కవచంను ధరించి ఉన్నారు.

హుజూర్ (స) తమ గుడారం నుండి బయటకు వస్తూ ఇలా పఠించారు. సయుహ్‌జముల్ జమ్‌ఉ వ యువల్లూన ద్దుబుర బలిస్సాఅతు మౌఇదు హుం వస్సఅతు అద్‌హా వ అమ్మర్రూ (అల్ ఖమర్: 46-47) అనగా అతి త్వరలోనే వీరంత ఓటమిని చవి చూస్తారు. వెన్ను చూపి పారిపోతారు. ఈ సమయంను గుర్చియే ముందు నుండి హెచ్చరించడం జరిగింది. ఈ సమయం చాలా కఠినముగా ఉంటుంది. చాలా భయంకరంగా ఉంటుంది.

(సహీ బుఖారి, కితాబుల్ జిహాద్ వసిర్రు బాబ్ మా ఖీల ఫి దర్‌ఉ ఉన్నబియు సల్లల్లాహు అలైహి వసల్లం వల్ ఖమీసు ఫిల్ హర్బ్, హదీస్ 2915)

ఇందుకు సంబంధించిన వివరాలను హ॥జ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ రజి సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో ఇలా వ్రాసారు. " మొత్తానికి వారు ముహాజిర్ లైన లేదా అన్సార్ అయినా, ఇద్దరూ ధైర్యంగా మరియు నిజాయితీగా పోరాడారు. కాని శత్రువుల సంఖ్య మరియు వారి యుద్ధ సామాగ్రి దాదాపు వారిని నాశనం చేయలేని శక్తిగా నిలిచాయి. ఈ క్రమంలో యుద్ధ ఫలితం చాలా అస్పష్టంగానే ఉంది. ఆcc హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రగాఢమైన ప్రార్థనలలో నిమగ్నమై ఉన్నారు, మరియు హుజూర్ (స) వేదన క్షణక్షణానికి రెట్టింపు అవుతుంది. అయితే, చివరకు, కొంత సమయం తర్వాత, ఆc హ॥జ్రత్c సల్లల్లాహు అలైహి వసల్లం సజ్దా నుండి లేచి, ఈ క్రింది దైవిక సంతోషకరమైన వార్తను పఠిస్తూ గుడారం నుండి బయటికి వచ్చారు: యుహ్‌జముల్ జమ్‌ఉ వ యువల్లూన ద్దుబుర .

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) సాహెబ్జాదాహ్ హ॥జ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పుట 362-363)

ఇమాం రాజీ రహ్మ గారు సూరా అల్-అన్ఫాల్ యొక్క సూక్తి వమా రమైత ఇజ్ రమైత వలాకిన్నల్లాహ రమా (అన్‌ఫాల్: 18)ను విశ్లేషిస్తూ ఇలా లిఖించారు. ఖురైష్‌లు దాడి చేసినప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా దుఆ చేశారు. ఓ అల్లాహ్ ఈ ఖురైష్‌లు తమ గుర్రపు మరియు యుద్ధ సామాగ్రితో నీ ప్రవక్తను తిరస్కరించడం కోసం, వ్యతిరేకించడం కోసం ఇక్కడికి వచ్చారు. ఓ అల్లాహ్ నీవు నాతో చేసిన వాగ్దానం ను అనుసరింఛ నేను నీ సహాయాన్ని కోరుతున్నాను. అప్పుడు జిబ్రాయీల్ అవతరించాడు. ఆపై ఇలా అన్నాడు. ఓ రసూలుల్లాహ్ (స)! ఒక పిడికెడు ఇసుకను తీసుకొని అవిశ్వాసుల వైపు వేయండి.' రెండు సైన్యాలు ఘర్షణ పడినప్పుడు, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం లోయ నుండి ఇసుక మరియు గులకరాళ్ళను తీసుకురావాలని హ॥జ్రత్ అలీ రజిను ఆదేశించారు, ఆపై దానిని అవిశ్వాసుల ముఖాలపై విసిరారు, ఇలా అన్నారు. షాహతిల్ వుజూహు అనగా వారి ముఖాలు పాడైపోవచ్చు. ఫలితంగా, అవిశ్వాసులు తమ కళ్ళు నలుపుకోవడం ప్రారంభించారు మరియు చివరికి ఓడిపోయారు. అప్పుడు, సర్వశక్తిమంతుడైన అల్లా ఇలా చెప్పాడు:వమా రమయిత ఇజ్ రమయిత వలాకిన్నల్లాహ రమా అనగా 'చేతి నిండా ఇసుకను విసిరింది నువ్వు కాదు, ఎందుకంటే నీ విసురు మానవ విసురు ప్రభావం మాత్రమే కలిగి ఉంటుంది. వాస్తవానికి, అల్లాహ్ దానిని విసిరాడు, దాని కారణంగా వారి కళ్ళలోకి ఇసుక పడింది.'బాహ్యముగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విసిరినప్పటికి దాని ప్రభావం సర్వశక్తిమంతుడైన అల్లా ద్వారా బహిర్గతమైంది."

(ఇమామ్ రాజీ, తఫ్సీర్ అల్-కబీర్, సంపుటి 8, పేజీ. 112, దార్ అల్-కుతుబ్ అల్-'ఇల్మియా, బెహ్‌రూత్ 2004)

ఈ యుద్ధానికి చెందిన సంఘటనలను వివరిస్తూ, హ॥జ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఇలా వ్రాశారు: దైవ ప్రవక్త(స) తన గుడారం నుండి బయటికి వస్తూ, నాలుగు దిశలలో ఒక చూపు చూశారు. ఆ సమయంలో రక్తపాతంతో వేడెక్కిన యుద్ధ క్షేత్రం కనిపించింది. అప్పుడు దైవ ప్రవక్త (స) కొన్ని ఇసుక మరియు గులకరాళ్ళను తీసుకొని అవిశ్వాసుల వైపు విసిరి, షాహతిల్ వుజూహు అనగా శత్రువుల ముఖాలు చెదిరి పోవును గాకా! అని పలికారు. ఆపై హుజూర్ (స) ముసల్మానులను పిలిచి మూకుమ్మడిగా దాడి చేయమని ఆదేశించారు. ముసల్మానుల చెవులకు తమ ప్రియతమ నాయకుని మాటలు వినపడగానే వారందరు నినాదిస్తూ ఒక్కసారిగా దాడికి పాల్పడ్డారు. మరోవైపు దైవ ప్రవక్త (స) పడికిలి నిండ ఇసుక రేణువులను తీసుకొని అవిశ్వాసులపై విసిరారు. ఆ సమయంలో పెద్ద గాలి తుఫాన్ రావడం వలన అవిశ్వాసుల కన్నులలో, నోటిలో, ముక్కులో ఇసుక రేణువులు నిండిపోయాయి. ఆ సమయంలో హుజూర్ (స) ఇలా అన్నారు. 'ఇది దైవిక సహాయంతో మాకు మద్దతు ఇవ్వడానికి వచ్చిన దేవుని దేవదూతల సైన్యం.' కొన్ని కథనాలలో, ఆ సమయంలో, కొంతమంది ఈ దేవదూతలను కూడా చూశారని కూడా చెప్పబడింది. ఏది ఏమైనప్పటికీ, ఉత్బా, షైబా మరియు అబూ జహ్‌ల్ వంటి నాయకులు అప్పటికే మట్టిలో కలిసిపోయారు. ముస్లింల ఈ తక్షణ దాడి మరియు ఆకస్మిక గాలుల ఫలితంగా, ఖురైషులు బలాన్ని కోల్పోవడం ప్రారంభించారు మరియు ఖురైష్ సైన్యంలో త్వరగా భయాందోళనలు చెలరేగాయి. శత్రువులు పారిపోయారు. అతి త్వరలోనే యుద్ధభూమి నిర్మానుష్యంగా మారిపోయింది. "

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హ॥జ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు పుట 363).

హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. '

"దేవునితో ఈ స్థాయిలో అనుబంధము ఉన్నచో , కొన్నిసార్లు మానవులు మానవ సామర్థ్యాలకు మించిన మరియు దైవిక బలాన్ని మరియు రంగును పొందగల చర్యలను నిర్వహించగలుగుతారు. ఉదాహరణకు, మన ప్రియతమ ప్రవక్త మరియు ప్రవక్తలందరి నాయకుడు, ప్రవక్తల ముద్ర, ఆయనపై శాంతి, బదర్ యుద్ధంలో అవిశ్వాసులపై కొన్ని ఇసుక రేణువులను విసిరారు, మరియు ఆ ఇసుక రేణువులును ప్రార్థన ద్వారా కాకుండా వారే స్వంతంగా ఆధ్యాత్మిక బలంతో విసిరారు.అయితే, ఆ చేతి ఇసుక రేణువులు దైవిక శక్తితో వ్యక్తమయ్యాయి మరియు శత్రు సేనలపై అద్భుతంగా పడ్డాయి, వారి కళుపై ప్రభావితం చూపాయి. వారంతా అంధులుగా మారారు మరియు ఆశ్చర్యం మరియు వేదనతో అధిగమించబడ్డారు, దీనివల్ల వారు తెలివి లేకుండా పరుగెత్తారు. ఈ అద్భుతాన్ని సర్వశక్తిమంతుడైన అల్లా ఈ సూక్తిలో ...... ప్రస్తావిస్తున్నాడు, అంటే, 'నువ్వు ఆ చేతిని విసిరినప్పుడు, దానిని విసిరింది నువ్వు కాదు, సర్వశక్తిమంతుడైన దేవుడు విసిరాడు.' శక్తి రహస్యంగా వ్యక్తమైంది. ఇది కేవలం మానవ బలం వల్ల వచ్చినది కాదు."

(ఆయినా-ఎ-కమలత్-ఎ-ఇస్లాం, రూహాని ఖజాయిన్, సంపుటి. 5, పేజీ. 65).

ఏది ఏమైనప్పటికి కొద్ది సమయంలోనే, విగ్రహారాధకులలో వైఫల్యం మరియు నిరాశ సంకేతాలను బహిర్గతమయ్యాయి. ముస్లింల తీవ్ర దాడుల కారణంగా వారివరుసలు అస్తవ్యస్తమైనాయి. వారు భయపడి పరిగెత్తడం ప్రారంభించారు. ముస్లింలు వారిని వెంబడించి ఓడించారు.

అవిశ్వాసులకు వ్యతిరేకంగా హ॥జ్రత్ సఅద్ రజి యొక్క బలమైన ఉత్సాహం మరియు ఆకాంక్షను గురించి ఇలా గలదు. శత్రువు చివరకు ఓటమిని అంగీకరించి వారి ఆయుధాలను వదిలివేసినప్పుడు, సహచరులు అవిశ్వాసులను పట్టుకోవడం ప్రారంభించారని నమోదు చేయబడింది. ఈ క్రమంలో, ఆc హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హ॥జ్రత్ సఅద్ రజి ముఖములో అసంతృప్తిని చూశారు. మరో మాటలో చెప్పాలంటే, అతను అసంతృప్తితో ముస్లింల చర్య వైపు చూస్తున్నాడు. ఆc హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హ॥జ్రత్ సఅద్ రజిను ను ఉద్దేశించి ఇలా అన్నారు, "ఓ సాద్, విగ్రహారాధకులను బంధించడం పట్ల మీరు అసంతృప్తిగా ఉన్నట్లు కనిపిస్తోంది." హ॥జ్రత్ సాఅద్ రజి ఇలా విన్నవించుకున్నారు. "నిజానికి, ఓ అల్లాహ్ ప్రవక్త(స) ! విగ్రహారాధకులకు వ్యతిరేకంగా ఇది మన మొదటి యుద్ధం మరియు మొదటి విజయం, కావున నా అభిప్రాయం ప్రకారం, వారిని సజీవంగా బంధీలుగా పట్టుకోవడానికి బదులు వీలైనంత ఎక్కువ మందిని చంపడం మంచిది.

(అల్-సిరతుల్-హలబియా, సంపుటి 2, పేజీ. 230, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బెహ్‌రూత్ 2002) వారిని జైలులో పెట్టడం తనకు ఇష్టం లేదని, వారందరినీ చంపేయాలని కోరుకున్నానని చెప్పాడు.

బదర్ యుద్ధంలో దేవదూతల అవతరణ గురించి, పవిత్ర ఖురాన్‌లో సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఇలా పేర్కొన్నాడు: ఇజ్ తస్తఘీసూన రబ్బకుం ఫస్తజాబ లకుం ఇన్ని ముమిద్దుకుం బి అలఫిన్ మిన్నల్ మలాఇకతి ముర్‌దిఫీన (అన్‌ఫాల్: 10) "మీరు మీ ప్రభువు సహాయాన్ని వేడుకున్నప్పుడు, మరియు అతను మీకు సమాధానమిచ్చాడు, 'నేను ఒకరినొకరు అనుసరించే వెయ్యి మంది దేవదూతలతో మీకు సహాయం చేస్తాను'"

బదర్ యుద్ధంలో దేవదూతలు దిగివచ్చారని ఆc హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సాక్ష్యమిచ్చారు. బదర్ యుద్ధం జరిగిన రోజున మహా ప్రవక్త ఇలా అన్నారు: "ఇదిగో జిబ్రాయిల్! అతను తన గుర్రపు పగ్గాలను పట్టుకొని యుద్ధ ఆయుధాలతో వస్తున్నాడు. సిరత్ ఇబ్న్ హిషామ్‌లో నమోదు చేయబడిన అనేక సహచరుల కథనాలు కూడ బదర్ యుద్ధంలో దేవదూతలు దిగివచ్చారని ధృవీకరిస్తున్నాయి.

(దాయిరే మాఆరిఫ్-ఎ-సిరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ (స), సంపుటి 6, పేజీ. 214, బజ్మ్ ఇక్బాల్ లాహోర్, ఏప్రిల్ 2022)

ఇందుకు సంబంధించి సహచరుల అనేక కథనాలు ఉన్నాయి. జిబ్రాయిల్ దేవదూత మహా ప్రవక్త (స) ముందు ప్రత్యక్షమై, "ముస్లింలలో, బదర్ యుద్ధంలో పాల్గొన్నవారికి ఎలాంటి స్థానమును కల్పిస్తున్నారు? అని అడిగారు.. అందుకు మహా ప్రవక్త (స) "వారు ఉత్తమ ముస్లింలు," లేదా ఇలాంటి మరొక పదాన్ని ఉచ్చరించారు. అప్పుడు జిబ్రాయిల్ ఇలా జవాబిచ్చాడు, 'ఆ విధముగానే బదర్ యుద్ధంలో పాల్గొన్న దేవదూతలు చాలా గొప్పవారు."

(సహీహ్ అల్-బుఖారీ, కితాబ్ అల్-మఘాజీ, బాద్ షుహూద్ అల్-

మలైకా బద్రన్, హదీస్ 3992)

ఒక జీవిత చరిత్ర రచయిత హజ్రత్ ఇబ్న్ అబ్బాస్ రజి యొక్క కథనాన్ని కూడా నమోదు చేసారు, వారు రజి ఇలా పేర్కొన్నాడు, "బాను గఫార్‌లోని ఒక వ్యక్తి నాకు ఈ క్రింది విధంగా చెప్పాడు: 'నేను మరియు నా పిన్నాన్న కుమారులం ఒక పర్వతాన్ని అధిరోహించాము, అక్కడి నుండి మేము బదర్ యుద్ధభూమిని చూడగలిగాము. మేము విగ్రహారాధకులం కావున ఎవరు ఓటమిని ఎదుర్కొంటారో వారిని దోచుకోవడం కోసం మేము అని ఎదురు చూస్తున్నాము. మేము ఆ పర్వతం మీద ఉండగా, ఒక మేఘం మా దగ్గరగా వచ్చింది. అందులోంచి గుర్రాల చప్పుడు వినబడుతోంది. అప్పుడు, "ఓ హైజుమ్, ముందుకు సాగండి" అని పిలిచిన ఒక స్వరం నేను విన్నాను. ఆ స్వరం వినగానే, మా పిన్నాన్న కుమారుల గుండె భయంతో కొట్టుకోవడం ఆగిపోయింది. అతను అక్కడే చనిపోయాడు. నా విషయానికొస్తే, నేను కూడా మరణానికి చేరువలో ఉన్నాను, అయినప్పటికీ, నన్ను నేను అదుపు చేసుకోగలిగాను.'"

(సిరత్ ఇబ్న్ హిషామ్, పేజీ. 431, దార్ అల్-కుతుబ్ అల్-'ఇల్మియా, బెహ్‌రూత్ 2001)

ఆ సమయంలో అవిశ్వాసిగా ఉన్నటు వంటి సోహైల్ బిన్ 'అమర్ ఇలా తెలిపారు., "బదర్ యుద్ధం జరిగిన రోజున, నేను తెల్లటి దుస్తులు ధరించి, నలుపు మరియు తెలుపు మచ్చల గుర్రాలను స్వారీ చేస్తున్న కొందరిని చూశాను. వారు ఆకాశాలకు మరియు భూమికి మధ్య ఉన్నారు మరియు ఖురైషుల ప్రజలను చంపి, బంధించారు. ఈ విధంగా, బదర్ యుద్ధంలో దేవదూతలను ముస్లింలు మాత్రమే కాదు, అవిశ్వాసులు కూడా చూశారు. (దాయిరే మాఆరిఫ్-ఎ-సిరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్స్, సంపుటి 6, పేజీ. 215, బజ్మ్ ఇక్బాల్ లాహోర్, ఏప్రిల్ 2022)

బదర్ యుద్ధంలోపాల్గొన్న అబూ ఉసైద్ మాలిక్ బిన్ రబియా తన దృష్టిని కోల్పోయిన తర్వాత జరిగిన ఒక సంఘటనను వివరించాడు. అతను ఇలా అన్నాడు, "నేను ఈ రోజు బదర్ మైదానంలో ఉండి ఉంటే మరియు నాకు ఈ రోజు చూపు ఉండి ఉంటే (అతను ఇలా చెప్పినప్పుడు, అతను అప్పటికే తన దృష్టిని కోల్పోయాడు, కాని అతను చూడగలిగినప్పుడు మరియు అతను బద్ర్ యుద్ధాన్ని చూసినప్పుడు అతను బదర్ గురించి ఏదో చెబుతున్నాడు. తన కళ్లతో) దేవదూతలు బయటకు వచ్చిన లోయను నేను ఖచ్చితంగా మీకు చూపించేవాడిని. ఈ విషయంలో నాకు ఎలాంటి సందేహం గాని లేదాఅనుమానం గాని లేదు. "

బదర్ యుద్ధంలో పాల్గొన్న అబూ దావూద్ మజానీ ఇలా వివరించారు. "నిస్సందేహంగా, బదర్ రోజున నేను ఒక అవిశ్వాసిపై దాడి చేయడానికి వెంబడించాను, అకస్మాత్తుగా, నా ఖడ్గము అతనిని చేరుకోకముందే అతని తల తెగిపోయింది. కావున అతనిని నాకు బదులుగా మరొకరు చంపారని నేను గ్రహించాను.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ రజి ఇలా తెలిపారు. బదర్ రోజున, దేవదూతలను వారి వెనుకకాల వేలాడుతున్న తెల్లటి తలపాగాలతో గుర్తించేవారము. హునైన్ రోజున, వారు తమ ఎర్రటి తలపాగాతో గుర్తించబడ్డారు. తలపాగ అరబ్బుల కిరీటం అని హజ్రత్ అలీ రజి వివరించారు. మరియు బదర్ రోజున దేవదూతలను వారి వెనుకకు వేలాడుతున్న తెల్లటి తలపాగా ద్వారా గుర్తించవచ్చు, కానీ జిబ్రాయిల్ మాత్రం పసుపు తలపాగా ధరించాడు.

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి బదర్ యుద్ధంలో కాకుండా దేవదూతలు ఏ యుద్ధంలోనూ పోరాడలేదని వివరించారు. వారు సంఖ్యను పెంచడానికి మరియు సహాయం చేయడానికి మాత్రమే ఇతర యుద్ధాలలో పాల్గొన్నారు కాని ఎవరిని వారు హతమార్చలేదు.

(సిరత్ ఇబ్న్ హిషామ్, పేజీలు. 431-432, దార్ అల్-కుతుబ్ అల్-'ఇల్మియా,బెహ్‌రూత్ 2001)ఈ కథనంను సిరత్ ఇబ్న్ హిషామ్ నుండి సేకరించడం జరిగింది.

దేవదూతల అవతరణ అనే విషయం కేవలం విశ్వాసులకు మాత్రమే శుభవార్త మరియు వారికి ఓదార్పునిస్తుందని కొందరు అనుకుంటారు,అంతేగాని దేవదూతలు యుద్ధంలో పాల్గొనలేదు అని అంటారు. ఈ ఆలోచన ప్రామాణికమైన కథనాలకు విరుద్ధంగా ఉంది. దేవదూతలు యుద్ధంలో చురుకుగా పాల్గొన్నారని ప్రామాణికమైన కథనాల ద్వారా నిరూపించబడింది. అయితే, ఒక దేవదూత సహాయం చేసినచో సరిపోయేది కదా! ఇలా వేలాది మంది దేవదూతలు ఎందుకు దిగారు? అని ప్రశ్నిస్తుంటారు. యుద్ధ సమయంలో దేవదూతలు దిగడం గురించి సహీహ్ అల్-బుఖారీ మరియు సహీహ్ ముస్లిం కథనాలను ఉదహరించిన తరువాత, ఇమామ్ ఇబ్న్ కథీర్ ఇలా వ్రాశాడు, "అల్లాహ్ పంపిన దేవదూతలు మరియు ముస్లింలకు దీని గురించి తెలియజేయడం ఒక రకమైన శుభవార్త, లేకపోతే, అల్లాహ్ వారు లేకుండానే అవిశ్వాసులకు వ్యతిరేకంగా ముస్లింలకు సహాయం చేసేవాడు. అందుకే సహాయం అల్లాహ్ నుండి మాత్రమే వస్తుందని మరియు సూరా ముహమ్మద్ అల్లాహ్‌లో అతను కోరుకుంటే, అతను కోరినట్లయితే, అవిశ్వాసుల నుండి ప్రతీకారం తీర్చుకోవచ్చని చెప్పాడు. అయినప్పటికీ, అతను ప్రజలను పరీక్షిస్తాడు.

(దాయిరే మఆరిఫ్-ఎ-సిరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ (స), సంపుటి 6, పేజీలు. 218-219, బజ్మ్ ఇక్బాల్ లాహోర్, ఏప్రిల్ 2022)

హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు ఇలా పేర్కొన్నారు: "బదర్ యుద్ధంలో, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మేఘాల నుండి ప్రత్యక్షమయ్యాడు. మరో మాటలో చెప్పాలంటే, ఇంకా యుద్ధం ఇంకా ప్రారంభం కాకముందే వర్షం పడింది, ఇది అవిశ్వాసులకు గొప్ప నష్టాన్ని కలిగించింది మరియు యుద్ధం కోణంలో చూసినచో విశ్వాసులకు గొప్ప ప్రయోజనం చేకూర్చింది. అప్పుడు, విశ్వాసులకు సహాయం చేయడానికి మరియు అవిశ్వాసులపై వారి విస్మయాన్ని స్థాపించడానికి, దేవదూతలు కూడా హృదయాలపైకి దిగారు. వాస్తవానికి, బదర్ యుద్ధంలో, తమ స్వంత కళ్లతో వారిని చూసిన చాలా మంది అవిశ్వాసులు ఉన్నారు, మరియు ఖుజియల్ అమర్‌కు అనుగుణంగా, అరబ్ కు చెందిన అధిపతులు ఒక్కొక్కరుగా చంపబడ్డారు.

(తఫ్సీర్-ఎ-కబీర్, సంపుటి 2, పేజీ. 458)

అదే విధంగా, తఫ్సీర్-ఎ-సాగీర్‌లో సూరా ఆల్-ఎ-ఇమ్రాన్ 127వ సూక్తి క్రింద వివరణాత్మక నోట్‌లో ఇలా వ్రాయబడింది: "దేవదూతలు ప్రస్తావించబడిన ఏకైక కారణం ఏమిటంటే, ఒక వ్యక్తి కలలో లేదా దర్శనంలో సంతోషకరమైన వార్తలను అందుకున్నప్పుడు, అది వారి సంకల్పాన్ని పెంచుతుంది, నిజానికి చూసినచో దేవుడు వారికి సహాయం చేస్తాడనేది వాస్తవ సందేశం."

(తఫ్సీర్-ఎ-సాగీర్, పేజి 96, సూరా ఆల్-ఎ-ఇమ్రాన్, వి. 127)

ఏది ఏమైనప్పటికీ, ఇది వాస్తవంగా కనిపించిన మరియు ఇతరులకు, ముస్లిమేతరులకు కూడా కనిపించే ఒక దృశ్యం.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఈ అంశంను గూర్చి ఆయినాయే కమాఅతే ఇస్లామ్‌లోని అత్-తబ్లీగ్‌లో భాగంలో ఇలా రాశారు. అరబ్బులు కొన్నిసార్లు నేను అధిక భాగం అరబి అనువాదంను ఉర్దూలో చదివినప్పుడు దానిని అరబిలోకి అనువాదించడంలో ఇబ్బందులు ఎదురవుతాయని విన్నవించుకున్నారు. అందుకే నేను అరబిక్‌లోని చదవడానికి ప్రయత్నిస్తాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు.

"وَ قَدْ جَرَتْ عَادَتُهٗ وَ سُنَّتُهٗ اَنَّهٗ يَخْتَارُ الْاِخْفَاءَ وَالْكَتْمَ فِيْ وَاقِعَاتٍ قَضَتْ حِكْمَتُهٗ اِخْفَاءَهَا وَ يَخْلُقُ الْاَهْوَاءَ فَتَحْشُرُ الْآرَاءُ اِلٰى جِهَاتٍ أُخْرٰى۔ وَإِذَا أَرَادَ اِخْفَاءَ صُوْرَةِ نَفْسِ وَاقِعَةٍ فَرُبَّمَا يَرٰى فِيْ تِلْكَ الْمَوَاضِعِ الْوَاقِعَةَ الْكَبِيْرَةَ صَغِيْرَةً مَهُوْنَةً ، وَالْوَاقِعَةَ الصَّغِيْرَةَ الْمَسْنُوْنَةَ كَبِيْرَةً نَادِرَةً وَالْوَاقِعَةَ الْمُبَشِّرَةَ مُخَوِّفَةً وَالْوَاقِعَةَ الْمُخَوِّفَةَ مُبَشِّرَةً۔ فَهٰذِهٖ أَرْبَعَةُ أَقْسَامٍ مِنَ الْوَاقِعَاتِ مِنْ سُنَنِ اللهِ كَمَا مَضٰى۔ أَمَّا الْوَاقِعَةُ الْكَبِيْرَةُ الْعَظِيْمَةُ الَّتِيْ اَرَادَ اللهُ اَنْ يُّرِيَهَا صَغِيْرَةً حَقِيْرَةً فَنَظِيْرُهَا فِي الْقُرْآنِ وَاقِعَةُ بَدْرٍ لِمَنْ يَتَدَبَّرُ وَ يَرٰى۔ فَاِنَّ اللهَ قَلَّلَ اَعْدَاءَ الْاِسْلَامِ بِبَدْرٍ فِيْ مَنَامِ رَسُوْلِهٖ لِيُذْهِبَ الرَّوْعَ عَنْ قُلُوْبِ الْمُسْلِمِيْنَ وَ يَقْضِيَ مَا أَرَادَ مِنَ الْقَضَاءِ۔ وَ أَمَّا الْوَاقِعَةُ الَّتِيْ اَرَادَ اللهُ اَنْ يُّرِيَهَا كَبِيْرَةً نَادِرَةً فَنَظِيْرُهَا فِي الْقُرْآنِ بِشَارَةُ مَدَدِ الْمَلَائِكَةِ كَيْ تَقَرَّ قُلُوْبُ الْمُؤْمِنِيْنَ وَ لَا تَأْخُذَهُمْ خِيفَةٌ فِيْ ذَالِكَ الْمَأْوٰى۔ فَاِنَّهٗ تَعَالٰى وَعَدَ فِي الْقُرْآنِ لِلْمُؤْمِنِيْنَ وَبَشَّرَهُمْ بِأَنَّهٗ يُمِدُّهُمْ بِخَمْسَةِ آلَافٍ مِنَ الْمَلَائِكَةِ وَ مَا جَعَلَ هٰذَا الْعَدَدَ الْكَثِيْرَ إِلَّا لَهُمْ بُشْرٰى۔ لِاَنَّ فَرْدًا مِنَ الْمَلَائِكَةِ يَقْدِرُ بِاِذْنِ رَبِّهٖ عَلٰى اَنْ يَّجْعَلَ عَالِي الْاَرْضِ سَافِلَهَا فَمَا كَانَ حَاجَةٌ اِلٰى خَمْسَةِ آلَافٍ بَلْ اِلٰى خَمْسَةٍ وَلٰكِنَّ اللهَ شَاءَ اَنْ يُّرِيَهُمْ نُصْرَةً عَظِيْمَةً فَاخْتَارَ لَفْظًا يَفْهَمُ مِنْ ظَاهِرِهٖ كَثْرَةُ الْمُمِدِّيْنَ وَ اَرَادَ مَا اَرَادَ مِنَ الْمَعْنٰى۔ ثُمَّ نَبَّهَ الْمُؤْمِنِيْنَ بَعْدَ فَتْحِ بَدْرٍ اَنَّ عِدَّةَ الْمَلَائِكَةِ مَا كَانَتْ مَحْمُوْلَةً عَلٰى ظَاهِرِ اَلْفَاظِهَا بَلْ كَانَتْ مُؤَوَّلَةً بِتَأْوِيْلٍ يَعْلَمُهُ اللهُ بِعِلْمِهِ الْأَرْفَعِ وَالْاَعْلٰى۔ وَ فَعَلَ كَذَالِكَ لِتَطْمَئِنَّ قُلُوْبُهُمْ بِهٰذِهِ الْبُشْرٰى وَيَزِيْدَهُمْ حُسْنَ الظَّنِّ وَالرِّجَاءِ"

(التبلیغ، روحانی خزائن، جلد5، صفحہ 447 تا 449)

అనువాదం క్రింది విధంగా ఉంది: అనాధిగా కొనసాగుతున్న అల్లాహ్ సాంప్రదాయం మరియు అలవాటు ఏమిటనగా అతడు గోప్యముగా రహస్యముగా దాచిపెట్టవలసిన అంశాలను గోప్యముగానే ఉంచుతాడు. నిజానికి ప్రజల కోరికలు మరియు అభిప్రాయాలు వాస్తవికతకు విరుద్ధంగా ఉంటాయి. కొన్నిసార్లు, అతను ఒక గొప్ప సంఘటనను చిన్నదిగా మరియు అప్రధానంగా కనిపించేలా చూపిస్తాడు లేదా ఒక చిన్న సంఘటనను గొప్పగా మరియు అసాధారణంగా కనిపించేలా చేస్తాడు. కొన్నిసార్లు అతను సంతోషకరమైన వార్తల సంఘటనను ఒక హెచ్చరికగా లేదా హెచ్చరికగా ఉన్నదానిని సంతోషకరమైన వార్తగా అనిపించేలా చేస్తాడు.ఇది సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఒక చిన్న మరియు ముఖ్యమైన విషయంగా కనిపించాలని కోరుకున్నాడు. అందుచేత, ఎవరికి కావాలంటే వారు ఆలోచించి, కళ్ళు తెరవాలి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ సాంప్రదాయం ప్రకారం కొనసాగే నాలుగు రకాల సంఘటనలు ఇవి. బదర్‌లో గొప్ప సంఘటన జరిగింది, బద్ర్ సందర్భంగా, అల్లాహ్ మహా ప్రవక్త (స)కు ఒక కలని చూపించాడు, అందులో ఇస్లాం యొక్క శత్రువులు సంఖ్య తక్కువగా ఉన్నట్లు అనిపించింది, కావున ముస్లింలు వారికి భయపడలేదు తద్వారా అల్లాహ్ కోరిక ఫలించింది. అప్పుడు, అల్లాహ్ గొప్పగా

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL / 2016 / 68817
Weekly BADAR Qadian బదర్
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA తెలుగు వార పత్రిక
POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 8. Thursday, 17 AUG 2023 Issue No. 33.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

మరియు అసాధారణంగా కనిపించాలని కోరుకున్న సంఘటన పవిత్ర ఖురాన్‌లో దేవదూతల సహాయం యొక్క శుభవార్తతో పోల్చబడింది, అది విశ్వాసుల హృదయాలను తేలికపరచడానికి మరియు యుద్ధ సమయంలో వారు భయపడకుండా ఉండటానికి. అందువల్ల, పవిత్ర ఖురాన్‌లో, సర్వశక్తిమంతుడైన అల్లా విశ్వాసులకు వాగ్దానం చేశాడు మరియు వారికి ఐదు వేల మంది దేవదూతలతో సహాయం చేస్తానని వారికి సంతోషకరమైన వార్తను ఇచ్చాడు. ఇక్కడ ఈ సంఖ్యను ఎందుకు ఎక్కువ చేసి చూపించాడనగా విశ్వాసులకు ఈ విషయం శుభవార్తగా నిలవాలి. నిజానికి ఒక్క దేవదూతయే అల్లాహ్ ఆజ్ఞపై భూమిని నాశనం చేసే శక్తిని కలిగి ఉంటాడు. ఈ సహాయం గొప్పదని వ్యక్తీకరించబడింది. అందుకే, అయిదువేలు కాదు, అసలు అయిదు గురు కూడ అవసరం లేదు. అయితే, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన శక్తివంతమైన సహాయాన్ని వ్యక్తపరచాలని కోరుకున్నాడు, అందువల్ల అతను సహాయం చేసేవారి యొక్క గొప్ప సంఖ్యను వ్యక్షపరిచే అటువంటి పదాలను ఉపయోగించాడు మరియు దీని అర్థం ఇదే. అప్పుడు, బదర్ విజయం తర్వాత, దేవదూతల సంఖ్య కేవలం పదాలకే పరిమితం కాదని, దాని అసలు అర్థం సర్వశక్తిమంతుడు, సర్వోన్నతుడు మరియు మహోన్నతుడైన అల్లాకు తెలుసునని అతడు విశ్వాసులకు తెలియజేశాడు. ఈ శుభవార్త ద్వారా వారి హృదయాలను తేలికపరచడానికి మరియు వారి సానుకూల ఆలోచన మరియు ఆశను పెంచడానికి అల్లాహ్ ఇలా చేసాడు.

(అత-తబ్లీగ్, రుహాని ఖజాయిన్ సంపుటి 5, పేజీలు. 447-449)

అవిశ్వాసులు ఎదుర్కొన్న ఓటమి గురించి ఇలా పేర్కొనడం జరిగింది. బహిరంగ యుద్ధం ప్రారంభమైన కొద్దిసేపటి తర్వాత అవిశ్వాస సైన్యం ఓటమి మరియు నిస్సహాయత సంకేతాలను చూపించడం ప్రారంభించింది. ముస్లింల భీకర దాడులతో వారి వరుసలు పూర్తిగాచెల్లా చెదురైనాయి. ముందు చెప్పినట్లుగా యుద్ధం దాదాపు ముగిసింది, మరియు అవిశ్వాసులు అసంఘటిత పద్ధతిలో వెనక్కి తగ్గారు మరియు అది తొక్కిసలాటగా మారింది. ముస్లింలు వారిని అనుసరించారు, వారిని చంపారు, కొట్టారు మరియు వారు ఘోరంగా ఓడిపోయే వరకు వెంబడించారు.

(అల్-రహీక్ అల్-మఖ్తుమ్ (అనువాదం), పేజి 299, అల్-మక్తబాహ్ అల్-సలాఫియా, లాహోర్, 2000)

ఒక కథనంలో ఈ విధముగా గలదు. ఈ యుద్ధం విగ్రహారాధకులకు అవమానకరమైన ఓటమి మరియు ముస్లింలకు స్పష్టమైన విజయం చేకూర్చింది. ఈ యుద్ధంలో, 14 మంది ముస్లింలు అమరులయ్యారు ముహాజిరున్ నుండి ఆరుగురు మరియు అన్సార్ల నుండి ఎనిమిది మంది. దీనికి విరుద్ధంగా, విగ్రహారాధకులు భారీ ఓటమిని చవిచూశారు. వారి 70 మంది వ్యక్తులు చంపబడ్డారు మరియు 70 మంది పట్టుబడ్డారు, వీరిలో ఎక్కువ మంది ప్రముఖ నాయకులు మరియు అధిపతులు ఉన్నారు.

(అల్-రహీక్ అల్-మఖ్తుమ్ (అనువాదం), పేజి 306, అల్-మక్తబాహ్ అల్-సలాఫియా, లాహోర్, 2000)

బదర్ యుద్ధంలో వీరమరణం పొందిన సహచరులు మొత్తం 14 మంది ఉన్నారు, ముందు చెప్పినట్లుగా, వారిలో ఆరుగురు ముహాజిరూన్‌లు నుండి మరియు ఎనిమిది మంది అన్సార్ల నుండి ఉన్నారు. ముహాజిరున్ పేర్లు: ఉబైదా బిన్ హరిస్ బిన్ ముత్తలిబ్, ఉమైర్ బిన్ అబూ వక్కాస్, ధు అల్-షిమలైన్, అనగా. ఉమైర్ బిన్ అబ్ద్ అమర్, ఆఖిల్ బిన్ బుకైర్, మిహజ్ మౌలా ఉమర్ బిన్ అల్-ఖత్తాబ్ యొక్క విముక్తి పొందిన బానిస మరియు సఫ్వాన్ బిన్ బైదా. అన్సార్లలోని అమరవీరులు: సాద్ బిన్ ఖైతామా, ముబాషిర్ బిన్ అబ్దుల్ ముంజీర్, యాజిద్ బిన్ హరిస్, ఉమైర్ బిన్ హుమామ్, రఫీ బిన్ అల్-ముఅల్లా మరియు హరిస బిన్ సురాఖా.

విగ్రహారాధకులలో 70 మంది పురుషులు చంపబడ్డారు, వీరిలో ఎక్కువ మంది ఖురైష్‌ల నాయకులు. హత్యకు గురైన వారి ప్రముఖ పేర్లు: హంజాలా బిన్ అబూ సుఫ్యాన్, హరిస బిన్ హజ్రమి, ఆమిర్ బిన్ హజ్రమి, ఉబైద్ బిన్ సైద్ బిన్ అల్-ఆస్, ఆస్ బిన్ సైద్ బిన్ అల్-ఆస్, ఉక్బా బిన్ అబి ము' అది, ఉత్బా బిన్ రబియా, షైబా బిన్ రబియా, వలీద్ బిన్ ఉత్బా బిన్ రబియా, హరిస బిన్ అమీర్ అబుల్ బఖ్తరీ, ఆస్ బిన్ హిషామ్, నఅద్ బిన్ హరిత్, అబుల్ ఆస్ బిన్ కైస్, ఆస్ బిన్ హిషామ్ రెండుసార్లు ప్రస్తావించబడ్డారు లేదా వారు ఇద్దరు వేర్వేరు వ్యక్తులు అయ్యి ఉండవచ్చును. ఉమయ్య బిన్ ఖలాఫ్, అబూ జహల్ వీరి పేరు అమర్ బిన్ హిషామ్. వీరిలో ఎక్కువ మంది మక్కాలో ముస్లింలకు మరియు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు హాని కలిగించే వారు.

(సిరత్ ఇబ్న్ హిషామ్, పేజి. 476-480, దార్ అల్-కుతుబ్ అల్-'ఇల్మియా, బెహ్రూత్ 2001) (కితాబ్ అల్-మఘజై లి అల్-వాకిది, సంపుటి 1, పేజి. 145, ఆలం అల్-కుతుబ్, బెహ్రూత్ 1984).

ఇన్షా అల్లాహ్ మిగిలిన విషయాలను తదుపరి ప్రస్తావనలో పేర్కొంటాను.

ఇప్పుడు నేను ప్రార్థనల వైపు మీ దృష్టిని ఆకర్షించాలనుకుంటున్నాను. పాలస్తీనా ముస్లింల కోసం ప్రార్థించండి. అల్లాహ్ వారికి సౌలభ్యాన్ని సృష్టిస్తాడు, అణచివేతకు గురవుతున్న వారికి మద్దతు ఇస్తాడు మరియు వారి హక్కులను నెరవేర్చే, వారికి సరైన మార్గనిర్దేశం చేసే మరియు అన్యాయాల నుండి వారిని రక్షించడానికి పోరాడే నాయకులను వారికి ఇస్తాడు. విపరీతమైన అణచివేతను చవిచూడాల్సి వస్తోందని,వారిని పట్టించుకుని మార్గనిర్దేశం చేసే వారెవరూ లేరనిపిస్తోంది. ముస్లింలు ఐక్యంగా ఉంటే ఈ కష్టాలను దూరం చేసుకోవచ్చు.

అదేవిధంగా, స్వీడన్ మరియు కొన్ని ఇతర దేశాలలో, "వాక్ స్వాతంత్ర్యం మరియు మతం" పేరుతో తప్పు చేసిన వారికి వారు కోరుకున్నది చేయడానికి అనుమతి ఇవ్వబడింది. దీని ద్వారా రోజు విడిచి రోజు ముస్లింల మనోభావాలను దెబ్బతీసే చర్యలకు పాల్పడుతున్నారు. వారి చర్యలు పూర్తిగా హేయమైనవి. వారు పవిత్ర ఖురాన్‌ను అగౌరవపరుస్తారు లేదా మహా ప్రవక్త (స)ను దుర్భాషలాడారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారిని పట్టుకోగలడు. దీనికి కూడా ముస్లిం ప్రభుత్వాలను తప్పుబడవచ్చును. ఎందుకంటే వారి అనైక్యత మరియు కలహాల కారణంగా, ఇస్లామిక్ వ్యతిరేక సంస్థలు ఈ తప్పుడు చర్యలకు పాల్పడుతున్నాయి. ముస్లింల నుండి స్పందన వస్తే, అది తాత్కాలికమే మరియు అది కూడా పనికిరానిది. అందువల్ల, ముస్లిం ప్రపంచం మరియు ముస్లిం ఉమ్మా నాయకుల కోసం హృదయపూర్వకంగా ప్రార్థించండి, దీని అవసరం చాలా ఉంది.

ఫ్రాన్స్‌లో కూడా ముస్లింలను టార్గెట్ చేసే దారుణమైన పరిస్థితి నెలకొంది. ముస్లింల ప్రతిస్పందన వారికి సహాయం చేస్తున్న వారిదికూడా తప్పుగా ఉంది, అశాంతి మరియు హింస ద్వారా ఏమీ సాధించబడదు. ముస్లింలు ఇస్లామిక్ బోధనలకు అనుగుణంగా నడుచుకోవాలి. వారి మాటలు మరియు పనులు ఇస్లామిక్ బోధనలకు అనుగుణంగా ఉన్నప్పుడే, వారు ఎలాంటి విజయాన్ని అయినా సాధిస్తారు. మొత్తానికి మనం దుఆలు మాత్రమే చేయగలము.

ముస్లిం ప్రపంచం కోసం ప్రత్యేకముగా మరియు ప్రపంచం కోసం సాధారణంగా ప్రార్థించండి, సర్వశక్తిమంతుడైన అల్లా ప్రతి ఒక్కరినీ అన్యాయాల నుండి రక్షించాలని, ప్రపంచంలో శాంతి మరియు సామరస్యాన్ని నెలకొల్పాలని మరియు ఒకరి హక్కులను మరొకరు నెరవేర్చడం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి ప్రతి ఒక్కరూ దుఆలు చేయగలరు. లేకుంటే ప్రపంచం పెను విధ్వంసం దిశగా పయనిస్తోందని నేను చాలాసార్లు చెప్పాను. సర్వశక్తిమంతుడైన అల్లా అతని కరుణను ప్రసాదించుగాక!.

అదే విధంగా, పాకిస్తాన్‌లోని అహ్మదీయుల కోసం ప్రార్థించండి. సర్వశక్తిమంతుడైన అల్లా వారిని అన్ని రకాల చెడుల నుండి వారిని రక్షించుగాక. ఫ్రాన్స్‌లో హత్యకు గురైన యువకుడికి మద్దతుగా పెద్దఎత్తున నిరసనలు జరుగుతున్నట్లు కనిపించినా.. వాస్తవానికి అక్కడి ప్రజల స్పందన వేరే విధముగా ఉన్నది.. ఫండ్ రైజింగ్ ప్రచారం నిర్వహించారని వినికిడి. చంపబడిన బాలుడు మరియు అరెస్టు చేయబడిన పోలీసు అధికారి ఇద్దరి కోసం చేస్తున్నారు. బాలుడి కోసం ప్రచారం కేవలం 2,00,000 యూరోలు మాత్రమే వసూలు అయ్యాయి, అయితే, పోలీసు అధికారికి సంబంధించి, అతనిపై చర్య తీసుకుంటారని చెప్పారు మరియు ప్రభుత్వం కూడా ఈ మేరకు ప్రకటనలు జారీ చేసింది, వారు అతని కోసం మిలియన్ యూరోలకు పైగా సేకరించారు.

సర్వశక్తిమంతుడైన అల్లా దయను ప్రసాదించుగాక, ప్రజలు న్యాయంతో వ్యవహరించేలా చేయగలడు. మరియు ముస్లింలు కూడా ఐక్యంగా ఉండేలా చేయగలడు. (ఆమీన్).

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz